# తెలంగాణ కిరణం

ఆదివారం, ఆగష్టు 18, 2024

ప్రజల కోసం - మాఅక్షరం

సంపుటి : 15 సంచిక : 93 పేజీలు : 8

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, rangareddy, nizamabad, nalgonda


# ఫోర్త్ సిటీకి మెట్రో రైలు



**హైదరాబాద్** హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్ నగరాలకు ధీటుగా మరో కొత్త నగరాన్ని నిర్మిస్తామని ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. దీన్ని నాలుగేళ్లలో పూర్తి చేస్తామని కూడా చెప్పారు. అక్కడ కంపెనీలకు హబ్‌గా తీర్చిదిద్దుతామని ఇప్పటికే వెల్లడించారు. ఈ క్రమంలోనే ఆ దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఈ నేపథ్యంలోనే హైదరాబాద్ నగరం నుంచి ఆ ఫోర్త్ సిటీకి రవాణా సౌకర్యాలు కల్పించాలని నిర్ణయించింది. దీని గురించి సమీక్షా సమావేశం నిర్వహించిన సీఎం రేవంత్ రెడ్డి ఫ్యూచర్ సిటీకి రహదారి, మెట్రో రైలు మార్గాన్ని నిర్మించాలని అధికారులకు సూచించారు. హైదరాబాద్ నుంచి ఫ్యూచర్ సిటీకి రహదారి అనుసంధానంపై సచివాలయంలో ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రస్తావించారు. ఈ సందర్భంగా శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి ఫ్యూచర్ సిటీకి రూట్‌మ్యాప్‌ను అధికారులు సీఎంకు వివరించారు. ఔటర్ రింగ్ రోడ్డు – ఓఆర్‌ఆర్ నుంచి రీజినల్ రింగ్ రోడ్డు ఆర్‌ఆర్‌ఆర్ వరకు ఈ మెట్రో మార్గం అనుసంధానం ఉండేలా మ్యాప్ ఉండాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఫ్యూచర్ సిటీలో రేడియల్ రోడ్ల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. కొత్త హైకోర్టు నుంచి ఫ్యూచర్ సిటీకి మెట్రో సర్వీసుల ప్రణాళికలు సైతం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. రోడ్డు, మెట్రో మార్గాలకు భూ సేకరణపై వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని హితవు పలికారు. రంగారెడ్డి జిల్లాలోని బెగరికంచ ప్రాంతాన్ని ఫ్యూచర్ సిటీగా అభివృద్ధి చేయనుందని ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. బంజారాహిల్స్‌లో ఉండే ప్రజలు ఎలా ఉంటారో బెగరికంచలో ఉండే వాళ్లు కూడా గొప్పలు చెప్పుకునే విధంగా ఈ ఫ్యూచర్ సిటీ నిర్మాణం ఉంటుందని రేవంత్ రెడ్డి చెప్పారు. బెగరికంచె సిటీకి విదేశాల నుంచి రూ.వేల కోట్ల పెట్టబడులు తెచ్చి హెల్త్, స్పోర్ట్, ఇతర కంపెనీలకు హబ్‌గా మారుస్తామని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డిని విమర్శిస్తూ తెలుగు పదాన్ని తప్పుగా పలికిన హరీశ్‌రావు. మరోవైపు హైదరాబాద్‌లో కొత్తగా మరో ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం ఏర్పాటు కానుండటంతో దానికి 100 ఎకరాల భూమిని కేటాయించడానికి తెలంగాణ సర్కారు సుముఖత వ్యక్తం చేసింది. ఈ క్రమంలోనే ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి బీసీసీఐ నగరంలో మరో కొత్త స్టేడియాన్ని నిర్మించనుందని దానికి భూమిని కేటాయిస్తామని ప్రకటించారు.

## ప్రధాని మోడీతో

# చంద్రబాబు భేటీ

- ఆర్థిక అంశాలపైనే ప్రధానంగా చర్చ
- పోలవరం, రాజధానికి నిధులపై ప్రస్తావన
- రుణపరిమితి పెంచాలని విన్నవించినట్లు సమాచారం
- పలువురు కేంద్రమంత్రులతోనూ చర్చలు



**న్యూఢిల్లీ :** ఏపీ సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటనలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీతో సమావేశమయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలపై ప్రధానితో చర్చించినట్టు సమాచారం. ముఖ్యంగా రుణాలు రీ షెడ్యూల్ చేయాలని కోరినట్లు తెలుస్తోంది. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి అయ్యే పూర్తి ఖర్చును భరిస్తామని కేంద్రం హామీ ఇచ్చిన నేపథ్యంలో.. ఆయా నిధుల మంజూరుపై ప్రధానితో మాట్లాడినట్లు తెలుస్తోంది. రాజధాని అమరావతి నిర్మాణానికి రూ.15 వేల కోట్ల ఆర్థిక సాయం చేయనున్నట్లు ఇటీవల జరిగిన బడ్జెట్ సమావేశాల్లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. ఈ నిధుల విడుదలపైనా చంద్రబాబు వాకబు చేసినట్లు సమాచారం. అంతేకాకుండా వెనకబడిన జిల్లాల జాబితాలో ఉన్న 8 జిల్లాలకు ఆర్థికసాయం కింద నిధులు విడుదల చేయాలని ప్రధాని మోదీని చంద్రబాబు కోరినట్లు తెలుస్తోంది. పోలవరం ప్రాజెక్టు విషయంలో వీలైనంత త్వరగా నిర్ణయం తీసుకుని నిధులు విడుదల చేయాలని ప్రధానమంత్రి మోదీని చంద్రబాబు కోరినట్లుగా తెలుస్తోంది. ప్రధానితో ఆయన సుదీర్ఘంగా సమావేశమయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై చర్చలు జరిపారు. ముఖ్యంగా రాష్ట్రానికి రుణ పరిమితి పెంచడంతో పాటు రాజధానికి ఇప్పిస్తామన్న పదిహేను వేల కోట్ల నిధుల గురించి.. ఇతర గ్రాంట్ల గురించి చర్చించినట్లుగా తెలుస్తోంది. జగన్మోహన్ రెడ్డి హయాంలో చేసిన అప్పులను రీషెడ్యూల్ చేయాలని ఏపీ ప్రభుత్వం ఇటీవలి కాలంలో ప్రధానంగా కోరుతోంది. ఈ అంశంపైనా ప్రధాని మోదీకి నివేదిక ఇచ్చినట్లుగా చెబుతున్నారు. గత ఐదేళ్ల కాలంలో జరిగిన ఆర్థిక విధ్వంసం వల్ల ఏపీ ఆర్థిక పరిస్థితి అత్యంత ఘోరంగా మారింది. ఈ క్రమంలో ఆర్థిక వ్యవస్థను దారిలో పెట్టుకోవాలంటే కేంద్ర సాయం అవసరమని భావిస్తున్నారు. ఈ క్రమంలో పలు ప్రతిపాదనలను రాష్ట్ర

2లో ▶

# రాహుల్ ప్రధాని కావడం తథ్యం

- ప్రభుత్వ కార్యక్రమాలను సోషల్ మీడియా తీసుకెళ్లాలి - మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పిలుపు



**సూర్యాపేట :** 2029 పార్లమెంట్ ఎన్నికల్లో రాహుల్ గాంధీ ప్రధాని కావడాన్ని ఎవ్వరూ ఆపలేరని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త, నేత కష్టపడి పని చేసి ఆ దిశగా కృషి చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసే ప్రతి కార్యక్రమాన్ని సోషల్ మీడియాలో ప్రచారం చేయాల్సిన బాధ్యత సోషల్ మీడియా సోల్జర్స్‌పై ఉందని ఆయన చెప్పారు. తాను ఇప్పుడే సోషల్ మీడియా గురించి నేర్చుకుంటున్నట్లు మంత్రి చెప్పుకొచ్చారు. ఈ తరంలో ప్రజలకు చేరువయేందుకు సోషల్ మీడియా బలమైన సాధనం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో నరేంద్ర మోడీ మీడియా సంస్థలను మూసివేశారని,

2లో ▶




## ట్రెయినీ డాక్టర్ హత్యాచారం

# కేసులో ఊహించని ట్విస్ట్

- పోలీసుల వెర్షన్ ఇదీ

**కోల్‌కత్తా :** పశ్చిమబెంగాల్ లోని కోల్‌కతాలో ట్రెయినీ డాక్టర్ పై జరిగిన హత్యాచారం ఘటనపై దేశ వ్యాప్తంగా నిరసన, ఆందోళన కొనసాగుతోంది. తమకు ప్రభుత్వాలు, పోలీసులు రక్షణ కల్పించాలని, దాంతోపాటు దారుణ హత్యకు గురైన డాక్టర్ కేసులో నిందితుడ్ని ఉరి తీయాలని వైద్యులు, నర్సులు, ఇతర వైద్య సిబ్బంది

2లో ▶

## రుణం తీరలే...

# బతుకు మారలే

- ట్విట్టర్ వేదికగా కెటిఆర్ విమర్శలు



**హైదరాబాద్ :** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు రుణమాఫీపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రుణమాఫీ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం మోసానికి పాల్పడుతోందని కేటీఆర్ పదే పదే విమర్శలు గుప్పిస్తూనే ఉన్నారు. తాజాగా ట్విట్టర్ వేదికగా కాంగ్రెస్ సర్కార్‌పై విరుచుకుపడ్డారు. రుణం తీరలే, రైతు బతుకు మారలే.. ! స్టేట్ లెవెల్ బ్యాంకర్స్ కమిటీ (ఎస్ఎల్బీసీ) లెక్క రూ. 49,500 కోట్లు. కేబినెట్ భేటీలో చెప్పింది రూ. 31 వేల కోట్లు బ్జడెట్లో కేటాయించింది. రూ. 26 వేల కోట్లు 3 విడతల వారీగా కలిపి ఇచ్చింది రూ. 17933 కోట్లు. ఒకే విడతలో రెండు లక్షల రైతు రుణమాఫీపై ప్రశ్నిస్తే దాడులు .. నిలదీస్తే బెదిరింపులు. అయినా తగ్గేదే లేదు.. నిగ్గదీసి అడుగుతాం.. నిజాలే చెపుతాం. కాంగ్రెస్ డొల్ల మాటల గుట్టు విప్పుతూనే ఉంటాం' అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

## 19 సంస్థలతో రూ.31,500 కోట్ల

# విలువైన ఒప్పందాలు

- విదేశీ పర్యటనపై మంత్రి శ్రీధర్ బాబు వివరణ



**హైదరాబాద్ :** రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు 19 సంస్థలతో రూ.31,500 కోట్ల విలువైన ఒప్పందాలు చేసుకున్నామని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ పెట్టుబడుల ద్వారా 30,750 ఉద్యోగాలు వచ్చే అవకాశముందన్నారు. 'దక్షిణ కొరియాలో దాదాపు 12 సంస్థలతో చర్చలు జరిపాం. ఏఐ, ఫ్యూచర్ సిటీలో పెట్టుబడులపై చర్చించాం. మూసీ పునరుజ్జీవం కోసం కొన్ని అధ్యయనాలు చేశాం. మూసీ సుందరీకరణపై ప్రపంచబ్యాంక్ అధ్యక్షుడితో చర్చించాం. రాష్ట్రంలో బయోడిజైర్ సిటీని ఏర్పాటు చేయాలని స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీని కోరాం' అని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు.

# హైదరాబాద్ చేరుకున్న సిఎం రేవంత్

- సిఎంను నివాసంలో కలిసిన హడ్కో ఛైర్మన్



**హైదరాబాద్ :** ఇటీవల ఖమ్మం పర్యటన తర్వాత తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి హుటాహుటిన ఢిల్లీకి వెళ్లారు. కాగా శనివారం ఢిల్లీ పర్యటనను ముగించుకుని ఆయన హైదరాబాద్‌కు చేరుకున్నారు. వచ్చి రాగానే తన నివాసంలో పలువురు ఉన్నతాధికారులతో సీఎం సమావేశం కానున్నట్లు తెలుస్తోంది. దీంతో పాటుగా మంత్రివర్గ విస్తరణ, పీసీసీతో పాటు వివిధ కార్పొరేషన్‌లపై సీఎం సమీక్ష చేయనున్నారు. ఇందుకోసం రేవంత్ అధ్యక్షతన ఆదివారం ఐటీసీ కోహినూర్‌లో సమావేశం ఏర్పాటు చేయనున్నారు. అలాగే ప్రభుత్వ పాలనపై ఈనెల 19 నుంచి వరుస సమీక్షలు నిర్వహించనున్నట్లు తెలుస్తుంది. ఇదిలా ఉంటే సీఎం రేవంత్ రెడ్డి అమెరికా పర్యటన నుంచి వచ్చి రాగానే ఢిల్లీ పర్యటన చేయడం.. టీపీసీసీ చీఫ్, మంత్రి వర్గ విస్తరణ అంశాలు చర్చించడానికి అని జోరుగా వార్తలు వస్తున్నాయి.ఇదిలావుంటే జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హడ్కో ఛైర్మన్ సంజయ్ కులక్షేత్ర, ఇతర ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు.

# నిందితులను కఠినంగా శిక్షించాలి

**- మహిళ డాక్టర్ పై అత్యాచారం, హత్యకు నిరసనగా ర్యాలీ**

**- మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలి**





**మద్దికేర** మహిళా డాక్టర్ పై అత్యాచారానికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించి, మహిళలపై దాడులను అరికట్టాలని డాక్టర్లు,మహిళలు,విద్యార్థులు తెలియచేస్తారు.పశ్చిమ బెంగాల్లోని ఆర్.జి కర్ మెడికల్ కాలేజీలో విధులు నిర్వర్తిస్తున్న మహిళా జూనియర్ డాక్టర్ మోమిత దేశ్నాథ్ పై అత్యాచారం హత్యకు నిరసనగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ రాగిణి మరియు శ్రీ విద్యా సాయి విద్యాసంస్థల ప్రిన్సిపల్,డైరెక్టర్ వెంకట మాధవ్,సునీత ల ఆధ్వర్యంలో శనివారం రోజున వైద్య ఆరోగ్య సిబ్బంది విద్యార్థులతో నిరసన ర్యాలీ నిర్వహించారు.

హత్యకు గురైన దేశ్నాథ్ స్మృతికి న్యాయం చేయాలని, మహిళా డాక్టర్లకు భద్రత కల్పించాలని, దోషులను కఠినంగా శిక్షించాలని, ప్రజలను కాపాడే డాక్టర్లపై దాడులు జరిగితే ప్రజలను ఎవరు కాపాడుతారని, డాక్టర్లపై జరిగే దాడులను వెంటనే ఆపాలని ఆరోగ్య సిబ్బంది,శ్రీ విద్యా సాయి సంస్థల విద్యార్థిని విద్యార్థులు మద్దికర మండలంలోని వీధివీధిన గళం విప్పారు.ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నిరంజన్ బాబు,హెల్త్ ఎడ్యుకేటర్ అక్బర్ బాషా,ఆరోగ్య పర్యవేక్షకులు సూర్యనారాయణ, కృష్ణమ్మ,జూనియర్ అసిస్టెంట్ సురేంద్ర, ఆరోగ్య కార్యకర్తలు,హెల్త్ ప్రొవైడర్లు,ఆశా కార్యకర్తలు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తత్తూరు శ్రీ రంగనాథస్వామికి ఎం. పి. డాక్టర్ బైరెడ్డి శబరి ప్రత్యేక పూజలు



**జూపాడు బంగ్లా :** నందికొట్కూరు నియోజకవర్గం జూపాలబండ మండలంలోని తత్తూరు గ్రామం ప్రముఖ వైష్టవ దేవాలయంలో వెలసిన శ్రీరంగనాథస్వామికి నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ ఆతీ. బైరెడ్డి శబరి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం నంద్యాల ఓఖ ఆతీ. బైరెడ్డి శబరి తత్తూరు గ్రామానికి చేరుకోగాని గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి, గ్రామ టీడీపీ నాయకులు శివారెడ్డిల ఆధ్వర్యంలో వందలాది మంది గ్రామస్తులు డప్పు, తప్పేట్ల వాయిద్యాలు, మేళతాలతో అపూర్వ ఘన స్వాగతం పలికారు.ఎంతో పురాతన చరిత్రగల మహిమానితుడు తత్తూరు శ్రీ రంగనాథస్వామిని శ్రావణ శనివారం ఓఖ ఆతీ. బైరెడ్డి శబరి దర్శనం చేసుకొని విశేష పూజలు నిర్వహించారు. ఆలయ పూజారులు పూర్ణకుంభంతో, ఆలయ మర్యాదలతో ఎంపీ శబరికి స్వాగతం పలికి స్వామి వార్లకు శబరితో ప్రత్యేక పూజలు చేయించి తీర్థం ప్రసాదం అందించి, శేష వస్రంతో సన్మానించి ఆశీర్వచనం చేశారు.

## ఘనంగా శ్రీ భూ ఆదివారహ స్వామి కళ్యాణ మహోత్సవం



**కమాన్ పూర్** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలోని శ్రీ ఆది వరహాస్వామి ఆలయంలో శ్రీ భూ ఆదివార స్వామి వారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా శనివారం జరిగింది. గత రెండు రోజులుగా స్వామివారి జయంతి ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజు శ్రీ భూ ఆదివారహ స్వామి వారి కళ్యాణ మహోత్సవం వేద పండితులు కనుకుంట్ల వరప్రసాద్ శ్రీనివాసాచార్యులు రామాంజనేయులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం నిత్యాభిషేకం గోపూజ తీర్థ ప్రసాద గోష్టి అలాగే నిత్య పూర్ణాహుతి తీర్థ ప్రసాద గోష్టి శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం నిత్య హోమం పూర్ణాహుతి తదితర వాటిని ఘనంగా నిర్వహించడం జరిగింది.ఉదయం నుండే భక్తులు ఆదివార స్వామి ఆలయానికి చేరుకొని స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని కళ్ళారా తిలకించారు. అలాగే భక్తులు స్వామివారి వద్ద పూజలు నిర్వహించి అభిషేకం గావించారు. అలాగే ఈ వేడుకలు ఆలయ ఈవో కాంతారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.మా దాసు రవీందర్ సుజాత దంపతుల ఆధ్వర్యంలో రెండోరోజు భక్తులకు అన్న దానం నిర్వహించారు.

## హాస్పిటల్లో విధులను బహిష్కరించిన ప్రభుత్వ వైద్య సిబ్బంది




**ఆళ్లగడ్డ** కలకత్తా నగరంలో వారం రోజుల క్రితం మహిళా వైద్యురాలు పై జరిగిన సంఘటనకు నిరసనగా ఆళ్లగడ్డ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్లు శనివారం అన్ని వైద్య సేవలను నిలిపివేసి నిరసన తెలియజేయడం జరిగింది. డాక్టర్లపై జరుగుతున్న దాడులను సామూహికంగా ఖండించడం జరిగింది. హాస్పిటల్స్ సూపరిండెంట్ డాక్టర్ సుజాత ఆధ్వర్యంలో డాక్టర్లు వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించి అనంతరం ర్యాలీ మానవహారం గా నిర్వహించడం జరిగింది. అనంతరం తహసిల్దార్ కార్యాలయానికి చేరుకొని తహసిల్దార్ జ్యోతి రత్నకుమారికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ తిరుపాలయ్య, డాక్టర్ శబరిస్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వంగాల దస్తగిరి రెడ్డి, మరియు వైద్య సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## రైతు నాయకులచే ఆర్డీఓ ఆఫీస్‌లో రైతు రుణమాఫీపై వినతిపత్రం సమర్పణ

**- రుణమాఫీ ప్రతి రైతుకు అందేలా అధికారులు చొరవ చూపాలి**

**- అల్లూరి మహేందర్ రెడ్డి**



**మెట్ పల్లి** రైతు రుణమాఫీ అర్హులందరికీ అందకపోవడంచే, రైతు నాయకులు ఆర్డీఓ ఆఫీస్ మెట్ పల్లిలో అధికారిని డి ఎ ఒ వసంతకీ వినతిపత్రం సమర్పించి అర్హులందరికీ రుణమాఫీ అందేలా చొరవ చూపాలని కోరారు. ఈ సందర్భంగా మాజీ సింగల్ విండో చైర్మన్ అల్లూరి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రకటించిన రైతు రుణమాఫీ చాలామంది రైతులకు కాలేదని అన్నారు. కొన్ని బ్యాంకుల సాంకేతిక కారణాలవల్ల రుణమాఫీ కాలేదని రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. అదేవిధంగా రెండు లక్షల పైచిలుకు ఋణం ఉన్నా రైతులకు రుణమాఫీ కాక మరియు కుటుంబం మొత్తం రెండు లక్షల పైన ఉన్నవారికి కూడ రుణమాఫీ కాలేదని దీనితో రైతులు చాలా ఆందోళనకు గురిఅవుతున్నారని అన్నారు.కావున దీనిపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని అధికారుల ద్వారా కోరుతున్నామని తెలిపారు. లేనిచో రైతులు ఆందోళన కార్యక్రమాలు చెపడతారని పేర్కొన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రుణమాఫీ కార్యక్రమం ఆభాసుపాలు కాకుండా చూడాలని అధికారులను కోరారు. అనంతరం వ్యవసాయ అధికారిణి ఎ డి ఎ లావణ్య గారిని మరియు ఏ. ఒ. ఆలీ గారిని కలిసి పరిస్థితి వివరించారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు గోపిడి అక్కపెల్లి, జరుపుల దేవదాస్, కాతిపెల్లి మోహన్ రడ్డి, గోపిడి వెంకట్ రెడ్డి, సుంకర ప్రసాద్, ఆడెపు రమణ, రెండ్ల రమేష్, మామిడి సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో మెరుగైన మౌలిక వసతులు కల్పించండి

**- వైద్యాధికారి కళ్యాణ్‌కు ఏఐవైఎఫ్ నాయకుల వినతి**



**దేవనకొండ** మండల కేంద్రమైన దేవనకొండ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం లో మెరుగైన మౌలిక వసతులు కల్పించాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) జిల్లా సహాయ కార్యదర్శి సి. రమేష్, ఏఐవైఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి ఎం. రామాంజనేయులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శనివారం అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) దేవనకొండ మండల సమితి ఆధ్వర్యంలో వైద్యాధికారి కళ్యాణ్ కు ప్రభుత్వాసుపత్రిలో నెలకొన్న సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల నుండి వైద్య సేవల నిమిత్తం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చిన కనీస వసతులు కల్పించడంలో మండల స్థాయి అధికారులు విఫలం చెందారని వారు ఆరోపించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు రోగులకు చాలీచాలని బెడ్లు ఉన్నాయన్నారు. ఎక్కువ సంఖ్యలో రోగులు వస్తే నేలపైనే పడుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. ల్యాబ్ టెక్నీషియన్ రెగ్యులర్ గా లేకపోవడం వలన దూరప్రాంతాలకు వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకోవాల్సిన పరిస్థితి దాపురించిందన్నారు. గతంలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్లకు కేరాఫ్ అడ్రస్ గా దేవనకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మొదటి స్థానంలో ఉండేదన్నారు. కానీ ప్రస్తుతం కుటుంబ నియంత్రణ ఆపరేషన్ల కోసం మహిళలు వ్యయ ప్రయాసలు ఎదుర్కొంటూ సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుందన్నారు. కావున మండల కేంద్రమైన ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం నందు మెరుగైన మౌలిక వసతుల కల్పనకు తక్షణ చర్యలు తీసుకొని కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు స్థానిక ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం నందు కొనసాగే విధంగా మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం మండల నాయకులు భాస్కర్, వీరాంజనేయులు, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీతో చంద్రబాబు భేటీ

ప్రభుత్వం కేంద్రం ముందు పెట్టింది. కేంద్ర ప్రభుత్వంలో టీడీపీ కీలక పాత్ర పోషిస్తోంది . బీజేపీకి పూర్తి మెజార్టీ లేకపోవడంతో టీడీపీ మద్దతు కీలకం. అందుకే టీడీపీ కీలక ప్రయోజనాలను సాధించుకుంటోందన్న అభిప్రాయం జాతీయ రాజకీయాల్లో ఉంది. చంద్రబాబు పర్యటనలో రాజకీయ చర్చలు కూడా చోటు చేసుకున్నాయని అంటున్నారు. ఆంధ్రప్రదేశ్ లో ఇటీవలి కాలంలో బయటపడుతున్న స్కాములు.. జగన్ పాలనలో చేసిన దోపిడీ గురించి పూర్తి స్థాయిలో ప్రధాని మోదీతో చంద్రబాబు చర్చించినట్లుగా చెబుతున్నారు. లిక్కర్ స్కామ్‌లో సీఐడీ దర్యాప్తుతో పాటు వేల కోట్ల నగదు లావాదేవీలు జరిగినందున ఈడీ విచారణకు సిఫారసు చేస్తామని స్వయంగా అసెంబ్లీలో ప్రకటించారు. ఈ విషయాన్ని మోదీ దృష్టికి తీసుకెళ్లినట్లుగా చెబుతున్నారు. అలాగే బయటపడిన అనేక స్కాముల విషయంలో.. తీసుకోవాల్సిన చర్యల విషయంలోనూ.. కేంద్ర దర్యాప్తు సంస్థల జోక్యం అవసరమని అడిగినట్లుగా భావిస్తున్నారు. మరో వైపు జాతీయ రాజకీయాలపైనా చర్చించినట్లుగా తెలుస్తోంది. తెలుగు రాష్ట్రాల రాజకీయంలో ఇటీవల కీలక మార్పులు వస్తున్నాయి. కొన్ని పార్టీల విలీనం.. మరికొన్ని పార్టీల పొత్తుల వ్యవహారాలు హాట్ టాపిక్ అవుతున్నాయి. అలాగే రాజ్యసభలో ఉపఎన్నికల తర్వాత ఎన్డీఏ మెజార్టీ సాధించనుంది. ఆ క్రమంలో ఎన్డీఏ అనుసరించాల్సిన వ్యూహంపైనా ప్రధాని మోదీతో చంద్రబాబు చర్చించినట్లుగా తెలుస్తోంది. చంద్రబాబు నాయు ఢిల్లీ పర్యటనలో భాగంగా ప్రధానితో పాటు, పలువురు కేంద్ర మంత్రులను శనివారం సాయంత్రం కలిశారు. ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ అయిన చంద్రబాబు మోదీని సన్మానించి రాష్ట్రంలో చేపట్టిన పనుల పురోగతిని, అందుకు కేంద్రం నుంచి కావాల్సిన సహాయాన్ని కోరారు. ఈ సందర్భంగా ప్రధానికి వినతి పత్రం అందజేశారు.రాజధాని అమరావతి నిర్మాణం పూర్తికి, పోలవరం ప్రాజెక్టుకు ఇదివరకే ప్రకటించిన విధంగా ఆర్థిక సహాయాన్ని వెంటనే విడుదల చేయాలని చంద్రబాబు కోరారు. దాదాపు గంటపాటు ఇద్దరి మధ్య చర్చలు జరిగినట్లు సమాచారం . అనంతరం చంద్రబాబు కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌ను కలిశారు. వీరి మధ్య 40 నిమిషాల పాటు సమావేశం కాగా రాష్ట్రానికి అభివృద్ధి, సంక్షేమానికి భారీగా నిధులు కేటాయించాలని కోరారు. అక్కడే ఉన్న ఉక్కు, గనుల శాఖ మంత్రి కుమారస్వామితో చంద్రబాబు సమావేశమయ్యారు. ఇటీవల కేంద్ర బడ్జెట్‌లో అమరావతికి ప్రత్యేక సహాయంగా రూ.15 వేల కోట్లను ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రకటించిన విషయం తెలిసిందే.

## ట్రైయినీ డాక్టర్ హత్యాచారం కేసులో ఊహించని ట్విస్ట్

చేసి, ఆపై అఘాయిత్యం జరిగిందని, ఆమె శరీరంలో 150 గ్రాముల స్పెర్మ్ ఉందని ప్రచారం జరిగింది. అంటే ఆమెపై జరిగింది అత్యాచారం కాదని, సామూహిక అత్యాచారం అని బాధితురాలి తల్లిదండ్రులు ఆరోపించారు. జూనియర్ డాక్టర్ పై ఘటనలో ప్రచారం అవుతున్న విషయాలపై పోలీసులు స్పందించారు. సోషల్ మీడియాలో, ప్రధాన మీడియాల్లో ప్రచారం అవుతున్న విషయాల్లో చాలా వరకు నిజం కాదని, ఆ వదంతుల్లో వాస్తవం లేదని కోల్‌కతా పోలీసులు కొట్టిపారేశారు. డాక్టర్ పోస్టుమార్టం ప్రక్రియ మేజిస్ట్రేట్ ఎదుట జరగగా, వీడియో తీశారు. అయితే ఆమె శరీరంలో ఎక్కడా ఎముకలు విరిగినట్లు పోస్టుమార్టం రిపోర్టులో లేదన్నారు కోల్‌కత్తా పోలీస్ కమిషనర్ వినేశ్ గోయల్ సామూహిక అత్యాచారం జరిగిందని, శరీరంలో దాదాపు 150 మిల్లీగ్రాముల వీర్యం ఉందన్న ప్రచారంలో నిజం లేదన్నారు. డాక్టర్ తల్లిదండ్రులు కోర్టులో వేసిన పిటిషన్ వల్లే చాలా వరకు వదంతులు పుట్టుకొచ్చాయన్నారు. వినేశ్ గోయల్ మాట్లాడుతూ ట్రెయినీ డాక్టర్ శరీరంలో 150 మిల్లీగ్రాముల వీర్యం గుర్తించారనేది నిజం కాదన్నారు. కొందరు ప్రజల్ని తప్పుదోవ పట్టించేందుకు ఈ కేసు వివరాలపై దుష్ప్రచారం చేస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు.ట్రెయినీ డాక్టర్ ది "అసహజ మరణం"గా పోలీసులు కేసు నమోదు చేయడం సైతం వివాదాస్పదమైంది. ఆసుపత్రి నుంచి పోలీసులకు ఫిర్యాదు చేయకపోవడంపై కలకత్తా హైకోర్టు ప్రశ్నించింది. ఎలాంటి ఫిర్యాదు రానప్పుడు అసహజ మరణం కేసు నమోదు చేయడం సాధారణ ప్రక్రియ అన్నారు. కేసు ఆత్మహత్యగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని తమపై ఎందుకు ఆరోపణలు చేస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. ఆమె తల్లిదండ్రులు కొందరు అనుమానితుల పేర్లను సీబీఐకి ఇచ్చారని, కొన్ని సోషల్ మీడియా పోస్టులతో సహచర డాక్టర్లను అనుమానితులుగా ప్రచారం జరిగింది. కానీ వాస్తవం ఏంటంటే ఇప్పటివరకూ ఒక్క వాలంటీర్ సంజయ్ రాయ్ పేరు మినహా ఏ ఇతర అనుమానితుల పేర్లను రికార్డుల్లో పేర్కొనలేదు. నిందితుడైన వాలంటీర్ ను పోలీసులు ఇదివరకే అరెస్ట్ చేసి విచారణ చేపట్టారు. రాత్రివేళ ప్రభుత్వ ఆసుపత్రిలో పీజీ సెకండియర్ చదువుతున్న జూనియర్ డాక్టర్ విధుల్లో ఉన్నారు. కానీ అనూహ్యంగా మరుసటి రోజు ఉదయం 10 గంటలకు హాస్పిటల్ సెమినార్ హాలులో ఆమె అర్ధనగ్న స్థితిలో చనిపోయి కనిపించారు. దేశ వ్యాప్తంగా నిరసన, ఆందోళన జరగడంతో ఈ కేసును కలకత్తా హైకోర్టు సీబీఐకి బదిలీ చేసింది. నిందితుడికి ఉరిశిక్ష వేయాలంటూ సీఎం మమతా బెనర్జీ సైతం ర్యాలీలో పాల్గొన్నారు. కేసు దర్యాప్తు ఆదివారం లోపు పూర్తి చేయాలని సీబీఐకి, పోలీసులకు ఆమె అల్టిమేటం ఇచ్చారు.

## రాహుల్ ప్రధాని కావడం తథ్యం

కానీ సోషల్ మీడియాని ఆపలేకపోయారన్నారు. ఆ మాధ్యమం ద్వారానే కాంగ్రెస్ ప్రచారం చేసి బీజేపీ సీట్లు తగ్గేలా చేయగలిగిందని ఆయన అభిప్రాయపడ్డారు. 2029ఎన్నికల్లో రాహుల్ గాంధీ ప్రధాని కావడానికి దీన్నే ప్రధాన మాధ్యమంగా వాడుకోవాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే వాళ్లకు పార్టీలో సరైన ప్రాధాన్యత ఉంటుందని మంత్రి అన్నారు. ప్రతి గ్రామానికి, ప్రతి వార్డుకు ఒక సోషల్ మీడియా సోల్జర్‌ని నియమించాలని నేతలకు పిలుపునిచ్చారు. ఇందుకు కాంగ్రెస్ మండల, గ్రామ శాఖల అధ్యక్షులు బాధ్యత తీసుకోవాలని ఆదేశించారు. అలాగే మహిళలు, మహిళా సంఘాల సభ్యులను సోషల్ మీడియాలో యాక్టివ్ చేయించాలని చెప్పారు. సోషల్ మీడియాపై నాలెడ్జ్ లేకుంటే నేతలకు పార్టీ టికెట్ ఇవ్వడం కష్టమే అని మంత్రి అన్నారు. కోదాడ, హుజూర్నగర్ నియోజకవర్గాల్లో తాము చేస్తున్న అభివృద్ధి పనులు ప్రచారం చేయడంలో వెనకపడినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. అభివృద్ధిలో రెండు నియోజకవర్గాల ఎమ్మెల్యేలం ఎంత చురుగ్గా ఉన్నామో అదే విధంగా సోషల్ మీడియాలో వాటిని ప్రచారం చేయడంలో స్థానిక నేతలు అంతే చురుగ్గా ఉండాలని మంత్రి ఆదేశించారు. కోదాడు, హుజూర్నగర్ నియోజకవర్గాల్లో ఏ ఒక్క ఎకరం ఎండిపోవడానికి వీల్లేదని, అందుకు ప్రతి లిఫ్ట్‌కు మరమ్మతులు చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు.

## మెడికోల నిరసనకు మంత్రి అనిత సంఘీభావం

**విశాఖపట్నం** కోల్ కతాలో వైద్యురాలి హత్యాచారం ఘటనపై... రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు కొనసాగుతున్నాయి. ఎఓం పిలుపు మేరకు.... వైద్య సేవలు నిలిపివేసి మెడికోలు రోడ్డెక్కారు. నిందితులను కఠినంగా శిక్షించి.. బాధితురాలికి సత్వర న్యాయం చేయాలంటూ డిమాండ్ చేశారు.విశాఖ జీవిఎంసీ గాంధీ విగ్రహం వద్ద చేపట్టిన నిరసన దీక్షలకు హోంమంత్రి అనిత మద్దతు ప్రకటించారు.ఈ సందర్భంగా వైద్యుల సమస్యలపై ఆరాదీశారు.డాక్టర్ల ఆందోళనలతో... అత్యవసర సేవలు మినహా మిగతా వైద్య సేవలు నిలిచిపోయాయి.

## కిడ్నాప్ కథ సుఖాంతం

**- అక్కాచెల్లెళ్లు క్షేమం**

**పిఠాపురం** తూర్పుగోదావరి జిల్లా ధవలేశ్వరంలో సంచలనం కలిగించిన ఇద్దరు బాలికల కిడ్నాప్ కేసును పోలీసులు ఛేదించి,కిడ్నాపైన అక్కాచెల్లెళ్ళను క్షేమంగా తల్లిదండ్రులకు అప్పగించారు.నిందితుడు మారోజు వెంకటేశ్ ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.జూలై 22న ధవళేశ్వరంలో తన పిల్లలు అపహరణకు గురైన విషయాన్ని బాలికల తల్లి సునీత పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు సరిగ్గా స్పందించకపోవడంతో ఆమె పిఠాపురం వచ్చి తెలుగుదేశంపార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి,పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మను ఆశ్రయించింది.

వర్మ తక్షణం స్పందించి మంత్రి నారా లోకేశ్,తూర్పుగోదావరిజిల్లా ఎస్పీ దృష్టికి తీసుకొని వెళ్ళారు.స్పందించిన జిల్లా ఎస్పీ నాలుగు ప్రత్యేక బృందాలు ఏర్పాటుచేసి నిందితుడు మారోజు వెంకటేశ్ ను అదుపులో తీసుకొని,అతని దగ్గరున్న ఇద్దరు బాలికలకు విముక్తి కల్పించారు.తల్లి సునీతకు బాలికలిద్దరినీ అప్పగించారు.ఈ సందర్భంగా బాలికల తల్లి సునీత పిఠాపురంలో మాజీ ఎమ్మెల్యే వర్మను కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు

తమ పిల్లలను కాపాడిన మాజీ ఎమ్మెల్యే వర్మకు,మంత్రి నారా లోకేశ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వర్మ మీడియాతో మాట్లాడుతూ.,ఈ కిడ్నాప్ వ్యవహారంపై వెంటనే స్పందించిన మంత్రి నారా లోకేశ్ కు,తూర్పుగోదావరిజిల్లా ఎస్పీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.కాగా సునీతకు మాజీ ఎమ్మెల్యే వర్మ ఆర్థిక సహాయాన్ని అందజేశారు....

# వైద్యురాలిపై హత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి

**- మాజీ జడ్పీటీసీ బాసు శ్యామల, హనుమంతు నాయుడు**




**గద్వాల్, ఆగస్టు 17, (తెలంగాణ కిరణం):** పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని కోల్‌కతాలో గల ఆర్‌జీ కార్ వైద్యశాలలో 31 ఏళ్ల జూనియర్ వైద్యురాలి హత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని మాజీ జడ్పీటీసీ బాసు శ్యామలహనుమంతు నాయుడు డిమాండ్ చేశారు. శనివారం గద్వాల పట్టణం పాత బస్టాండ్ లో కాలేజ్ విద్యార్థులతో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా బాసు శ్యామల మాట్లాడుతూ.. స్వాతంత్రం వచ్చి 78 ఏళ్లు గడుస్తున్నా దేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని అన్నారు. ఆఖరికి ప్రజల ప్రాణాలను కాపాడే డాక్టర్లకు ఆసుపత్రిలో రక్షణ లేకుండా పోతోందన్నారు. విధుల్లో ఉన్న డాక్టర్లే అత్యాచారానికి గురవుతుంటే దేశంలో పరిస్థితులు ఎలా ఉన్నాయో అర్థమవుతుందని అన్నారు. ఇదేనా స్వాతంత్ర్యం అని ప్రశ్నించారు. ఎలా అయితే పోలీసులకు, లాయర్లకు, ప్రభుత్వ ఆఫీసర్లకు తాము విధుల్లో ఉండగా రక్షణ కల్పిస్తారో, అదేవిధంగా ప్రభుత్వ డాక్టర్లకు కూడా రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. పోస్టుమార్టం రిపోర్టును బహిర్గతం చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గీత, సునీత, పావని, శ్రీలేఖ, అర్చన, ఎండీ. మాజు, రహమాద్, విష్ణు, గంగాధర్, రేహాన్, జిలానీ,రామ్ చరణ్, గోపి, కామేష్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సమాజ పరిపూర్ణ భాగస్వామ్యంతోనే "పాఠశాలల అభివృద్ధి"

**- మండల విద్యాధికారి జయరాములు**



**పెబ్బేరు, అగస్టు 17, (తెలంగాణ కిరణం):** పెబ్బేరు చెంచువాడ ప్రాథమిక పాఠశాల, మండలంలో శనివారం ప్రధానోపాధ్యాయులు దాసరి చిన్నరాములు గారి అధ్యక్షతన నిర్వహించిన పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ లో ఉమ్మడి మండల విద్యాధికారి జయరాములు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా ప్రధానోపాధ్యాయులు చిన్నరాములు మాట్లాడుతూ పీటీమ్ కార్యక్రమ ఉద్దేశ్యాలను వివరించారు. అనంతరం మండల విద్యాధికారి జయరాములు మాట్లాడుతూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఉపాధ్యాయులు, సమాజం కృషిచేయాలన్నారు. పాఠశాలలో సమాజం భాగస్వామ్యం కావాలని, విద్యార్థుల తల్లిదండ్రులు ప్రతినెల ఒక్కసారైనా పాఠశాలను సందర్శించి విద్యార్థుల ప్రగతిపైన, ఉపాధ్యాయుల పనితీరు పైన, పాఠశాలలో ఉన్నటువంటి సమస్యల పరిష్కారం కోసం ఉపాధ్యాయులతో చర్చించాలని తెలియజేశారు. తెలుగు అలాగే ఆంగ్లంలో విద్యార్థులు పాఠ్యాంశాలను చక్కగా చదవారు. రాష్ట్ర వ్యాప్తంగా పలు సంఘటనలు నమోదవుతున్నందున సందర్భాన మధ్యాహ్న భోజన సిబ్బంది మరింత జాగ్రత్తగా మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని అందించాలన్నారు. పాఠశాలలో విద్యార్థులకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని, మధ్యాహ్న భోజనం వండిన తర్వాత ఏజెన్సీలో ఒకరు ఉపాధ్యాయులో ఒకరు తప్పకుండా రుచి చూడాలని తెలియజేశారు. ఈ విషయంలో ఇరు మండలాల్లోని ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉన్నందున తల్లిదండ్రులు పాఠశాలకు ఒక టీచర్ను కేటాయించాలని కోరగా వర్క్ అడ్జెస్ట్ మెంట్ లో తప్పకుండా ఈ పాఠశాలకు ఒక టీచర్ను ఏర్పాటు చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. అదేవిధంగా శనివారం నిర్వహించిన పీటీమ్ సమావేశ వివరాలను తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ అప్ లో వెంటనే నమోదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎపిపిసి ఛైర్పర్సన్ పార్వతి శివసాయి, అంగన్వాడీ టీచర్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గుమ్మడం క్లస్టర్ రైతు వేదికలో.. "అన్నదాతల నిరసనలు"



**పెబ్బేరు, అగస్టు 17, (తెలంగాణ కిరణం):** పెబ్బేరు మండల పరిధిలోని గుమ్మడం క్లస్టర్ రైతు వేదికలో రుణమాఫీ కానీ రైతుల నిరసనకు కేంద్ర బిందువు అయింది. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన గడువు లోపలనే తాము పంట రుణాలు వివిధ బ్యాంకుల ద్వారా తీసుకున్నామని, చాలామంది రైతులకు 2 లక్షల రూపాయల లోపు తీసుకున్న రైతులకు కూడా మాఫీ రాలేదని, 2 లక్షల రూపాయల పైగా తీసుకున్న రైతులకు కూడా మాఫీ రాలేదని అన్నదాతలు పెద్ద ఎత్తున రైతు వేదికలో తమ నిరసనను తెలియజేసి స్థానిక వ్యవసాయ విస్తరణాధికారి ప్రశాంత్ కుమార్ కు వినతిపత్రం ఇచ్చి, పంట రుణం తీసుకున్న ప్రతి రైతుకు ఎలాంటి షరతులు లేకుండా పంట రుణాలు మాఫీ చేయాలని రైతుల డిమాండ్ చేశారు.

లేనియెడల తమ ఉద్యమాన్ని మండల ,జిల్లా కేంద్రాలకు విస్తరించి పోరాటం ప్రారంభిస్తామని రైతులు వెంకటస్వామి, ఆంజనేయులు, సత్యం యాదవ్, పాలెం శ్రీనివాసులు, నాగేష తదిత రైతులు పాల్గొన్నారు.

# జన్మదిన వేడుకల్లో పాల్గొన్న అలంపూర్ బిఆర్ఎస్ యువజన నాయకులు ఆర్.కిషోర్

**- షేక్ పల్లె మాజీ సర్పంచ్ రవన్న**



**జోగులమ్మ గద్వాల, ఆగస్టు 17, (తెలంగాణ కిరణం):** శనివారం ఎర్రవల్లి మండల కేంద్రంలోని జరిగిన ఇటిక్యాల మండలం వల్లూరు గ్రామానికి చెందిన డీలర్ కృష్ణారెడ్డి కూతురు జన్మదిన సందర్భంగా కృష్ణారెడ్డి ఆహ్వానం మేరకు జన్మదిన వేడుకల్లో అలంపూర్ బిఆర్ఎస్ యువజన నాయకులు ఆర్.కిషోర్ తోపాటు షేక్ పల్లె మాజీ సర్పంచ్ రవన్న పాల్గొన్నారు. అనంతరం అలంపూర్ టిఆర్ఎస్ యువజన నాయకులు ఆర్ కిషోర్ మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని, ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ ,వెంకట్రాములు, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు "సంటి మహేష్" జన్మదిన వేడుకలు..




**వేములవాడ, ఆగస్ట్ 17, (తెలంగాణ కిరణం విలేకరి):** భారతీయ జనతా పార్టీ దళిత మోర్చా రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు సంటి మహేష్ జన్మదిన వేడుకలను శనివారం ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, దళిత మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుమ్మరి శంకర్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గోపు బాలరాజులు శాలువాతో సత్కరించి, సంటి మహేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ.. దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడిగా సంటి మహేష్ తనకు అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా కృషి చేస్తూ రాజన్న సిరిసిల్ల జిల్లాలో దళిత మోర్చాను మరింత బలోపేతం చేశారని కొనియాడారు. రాబోవు రోజుల్లో దళిత అభ్యున్నతి కోసం, సమ సమాజ నిర్మాణం కోసం సంటి మహేష్ సాయశక్తులా కృషి చేయాలని కోరారు. ఆ రాజన్న ఆశీస్సులతో ఇలాంటి పుట్టిన రోజులు సంటి మహేష్ మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమములో సురుగు వెంకటేష్, రూరల్ మండల ప్రధాన కార్యదర్శి పరమేష్ బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# పాండిచ్చేరి సెంట్రల్ యూనివర్సిటిలో పీజీ సీట్లు పొందిన విద్యార్థులకు సన్మానం



**గద్వాల, ఆగస్టు 17, (తెలంగాణ కిరణం):** గద్వాలలోని మహారాణి ఆదిలక్ష్మి దేవమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు బిఎ పూర్తి చేసుకున్న ఎం. అభిత అనే విద్యార్థినికి పీజీ హిస్టరి సబ్జెక్ట్ నందు మరియు బీఎస్ సి పూర్తి చేసుకున్న హరిహరన్ గౌడ్ అనే విద్యార్థికి పీజీ. స్టాటిస్టిక్స్ సబ్జెక్ట్ నందు పాండిచ్చేరి సెంట్రల్ యూనివర్సిటీలో సీటు పొందారు. ఇందుకు గాను శనివారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ షేక్ కలందర్ బాషా పీజీ సీట్లు పొందిన విద్యార్థులను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కో-ఆర్డినేటర్ డాక్టర్ కె చంద్రమోహన్, డాక్టర్ కె. సత్యన్న, రాధిక, కళాంశాల ఏఓ మబ్బుల్ అహ్మద్, కామర్స్ విభాగ అధిపతి సురెందర్ రెడ్డి, హిస్టరి అధ్యాపకులు జా బిక్యానాయక్, రమాదేవి, తదితర అధ్యాపకులు మరియు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్ సి వర్గీకరణకు అండగా నిలిచిన మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులును సన్మానించిన మంద కృష్ణ మాదిగ



**యాదాద్రి భువనగిరి, ఆగస్టు 17, (తెలంగాణ కిరణం ప్రతినిధి):** మొదటి నుండి ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ఉద్యమానికి మద్దతుగా నిలిచిన యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజక వర్గంమాజీ ఎమ్మెల్యే,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు మోత్కుపల్లి నర్సింహులును శనివారం హైదరాబాద్ లోని ఆయన నివాసంలో మంద కృష్ణ మాదిగ కలిసి సన్మానించారు. అదేవిదంగా 30 సంవత్సరాలుగా పోరాడి ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను సాధించిన జాతి అధినేత మందకృష్ణ మాదిగను మోత్కుపల్లి నర్సింహులు, ఆయన కుటుంబ సభ్యులు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు కోసం భవిష్యత్ కార్యాచరణతో పాటు పలు అంశాలపై చర్చించుకున్నారు.

# పోరాటాలతోనే పార్టీ కి పూర్వ వైభవం

**- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కూనంనేని సాంబ శివరావు**



**యాదాద్రి భువనగిరి, ఆగస్టు, 17, (తెలంగాణ కిరణం ప్రతినిధి):** యాదాద్రి భువనగిరి జిల్లా నియోజకవర్గం కేంద్ర మైన ఆలేరు పట్టణంలోని దినేష్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో సోమవారం సిపిఐ పార్టీ జిల్లా కౌన్సిల్ సమావేశంజరిగింది.ప్రజల మధ్య ఉంటూ వారి సమస్య లపై నిరంతర పోరాటాలు చేయాలని ద్వారానే పార్టీకి పూర్వ వైభవం వస్తుందని సీపీఐ రాష్ట్ర కార్య దర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు అన్నారు.శుక్రవారం ఆలేరులో సిపిఐ పార్టీ చెక్క వెం కటేష్ అధ్యక్షతన జరిగిన సీపీఐ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా సమితి కౌన్సిల్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి వందవ వసంతంలోకి అడుగిడనున్న నేపథ్యంలో ప్రజా సమస్యలపై ఉద్యమాలు నిర్మించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు, రైతుభరోసా, పేదలకు ఇళ్లు, ఆసరా పింఛన్లు తదితర సమస్యలపై పోరాటాలు చేయాలని పేర్కొన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఆలేరు ప్రాంతం నుంచి ఆరుట్ల రామ చంద్రారెడ్డి, కమలాదేవి పేదప్రజల పక్షాన చిరస్మర ణీయ పోరాటం సాగించారని, వారిని స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా ఉద్యమాలు చేసి దేశ సమగ్రతను కాపాడాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక, విద్యార్థి, రైతు వ్యతిరేక విధానాలను ఎండగట్టాలన్నారు. కూనంనేని సాంబశివరావు, వేదికపై పల్లా వెంకట్రెడ్డి, గోద శ్రీరాములు మాట్లాడారు. నీటి ప్రాజెక్టులను గాలికొదిలేసిందని, ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రభుత్వమైనా వాటిని త్వరగా పూర్తి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఐ పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పల్లా వెంకట్ రెడ్డి,సిపిఐ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు, సహాయ కార్యదర్శు లు యానాల దామోదర్ రెడ్డి, బోలగాని సత్య నారాయణ, యాదాద్రి భువనగిరి జిల్లా కార్యవర్గ సభ్యులు కొల్లూరు రాజయ్య, బండి జంగమ్మ, ఏశాల అశోక్, బోడ సుదర్శన్, చెక్క వెంకటేష్, గాలయ్య, హరిచంద్ర, కల్లెం కృష్ణ, ఎండీ ఇమ్రాన్, శ్రీనివాస్, గోరేటి రాములు, శ్రీధర్, మండల కార్యదర్శులు వెంకట్, మారపాక వెంకట్, మహేందర్, కనకయ్య, భాస్కర్, శాంతికుమార్, పల్లెశేఖర్ రెడ్డి, మహేష్, మాణిక్యం, అంజయ్య, రాములు,రాజమణి, తదితరులు పాల్గొన్నారు.

# కుట్టుశిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్ ల పంపిణీ

**- ముఖ్య అతిథులుగా కిరణ్ కుమార్ రెడ్డి, బీర్ల ఐలయ్య, బండ్రు శోభారాణి**



**యాదాద్రి భువనగిరి, ఆగస్టు 17, (తెలంగాణ కిరణం ప్రతినిధి) :** యాదాద్రి భువనగిరి జిల్లా నియోజకవర్గం కేంద్రమైన ఆలేరు పట్టణంలోని వై ఎన్ ఎస్ గార్డెన్ ఫంక్షన్ హాల్లో శుక్రవారం మథర్ ఎడ్యుకేషన్, రూరల్ డెవలప్మెంట్ సొసైటీ చైర్మన్ బొజ్జ సంధ్య రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆలేరు,భువనగిరి, జనగామ నియోజకవర్గాల పరిధిలోని కుట్టుమిషన్ శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, తెలంగాణరాష్ట్ర మహిళా సహకార అభివృద్ధి సంస్థ చైర్మన్ బండ్రు శోభారాణి, టీపీసీసీ కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి లు హాజరై మాట్లాడారు. మహిళ సాధికారత సాధించినప్పుడే సమాజంలో నిజమైన అభివృద్ధి జరుగుతందన్నారు. మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకుంటే, వాళ్ళ పిల్లలని గొప్పగా చదివించి, కుటుంబానికి ఆసరా గా ఉంటరాన్నారు. అందుకే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రభుత్వం మహిళలకు పథకాలల్లో పెద్దపీట వేసిందన్నారు. గృహలక్ష్మి, మహలక్ష్మి వంటి పథకాల ద్వారా మహిళలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. బొజ్జ సంధ్య రెడ్డి తన బాధ్యతతో, ఎంతో మంది కుటుంబాలకు ఇలాంటి శిక్షణ కార్యవమాల ద్వారా వెలుగులు నింపుతుం దన్నారు. శ్రావణ వరలక్ష్మి వ్రతం ఇంత మంది మహాలక్ష్మిలను కలవటం చాలా సంతోషంగా ఉందన్నారు. అలాగే ప్రతి ఆడబిడ్డకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఆలేరు పట్టణ అధ్యక్షులు ఎం ఏ. ఎజాస్, ఆలేరు మండల మాజీ ఎంపీపీ గంధమల్ల అశోక్, మాజీ ఎంపీటీసీ ఆరె ప్రశాంత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతలఫణి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా ఎం ఏ. ఎజాస్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# ఏకశిలలో.. ఘనంగా "రాఖీ సంబరాలు"




**హుజురాబాద్, ఆగస్టు 17 (తెలంగాణ కిరణం విలేఖరి) :** తుమ్మనపల్లి గ్రామ శివారులోని, ఏకశిలా సీబీయస్ఇ పాఠశాలలో, విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులని ఉపాధ్యాయులు ముందస్తు రాఖీ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. అలాగే నేను నీకు రక్ష, నీవు నాకు రక్ష, మనం ఇద్దరం కలిసి దేశానికి రక్షణ అని నినాదాలు చేస్తూ, విద్యార్థినిలు రాఖీ కట్టారు మరియు పర్యావరణ పరిరక్షణలో భాగంగా, చెట్లకు కూడా రాఖీలు కట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన చైర్మన్ గౌరు తిరుపతి రెడ్డి కి విద్యార్థినిలు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ, విద్యార్థి దశ నుండి సోదరా భావం పెంపొందించుకొని పరస్పరం సహాయ సహకారాలు చేసుకుంటూ ముందుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ చిదురాల దినేష్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ దూడల నరేష్, స్టాఫ్ ఇంచార్జ్ శరత్ బాబు మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయిపాపన్న గౌడ్ 374వ జయంతి ఉత్సవాల సన్నాహక కమిటీ సమావేశం



**జమ్మికుంట, ఆగస్టు 17 (తెలంగాణ కిరణం విలేఖరి) :** రాష్ట్ర ప్రభుత్వం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374వ జయంతి కార్యక్రమం, ఆదివారం రోజున నిర్వహించుటకై, బీసీ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్, అధ్యక్షతన సన్నాహక సమావేశం రౌండ్ టేబుల్ నిర్వహించి, అందరి గౌడ సంఘాల సూచనలతో, రవీంద్రభారతి లో, అలాగే అన్ని జిల్లా కలెక్టరేట్ లో ప్రభుత్వం నిర్వహించే జయంతి కార్యక్రమం విజయవంతం చేయడానికి కార్యచరణ రూపొందించారు. జయంతి ఉత్సవ కమిటీ రాష్ట్ర కన్వీనర్ గా హాజరైన సర్వాయిపాపన్న మోకుదెబ్బ గౌడ సంఘము రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు జక్కె వీరస్వామి గౌడ్ పాల్గొని సూచన చేస్తు, రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించే కార్యక్రమం అందరు గౌడ సంఘాలు భుజస్కంధాలపై వేసుకొని విజయవంతం చేయాలన్నారు. అలాగే అన్ని గ్రామాల్లో ఉదయం 9 గంటల లోపు పాపన్న గౌడ్ జయంతి వేడుకలు నిర్వహించుకొని, బీసీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో, ప్రభుత్వం నిర్వహించే 33 జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల్లో పాల్గొని విజయవంతం చేయాలని, అదే విదంగా రాష్ట్ర కమిటీ నాయకులు హైదరాబాద్ లో చుట్టు పక్కన ఉన్న జిల్లాల నాయకులు, గౌడ సోదరులు, సోదర బీసీ సంఘాల నాయకులు, బహుజన సోదరులు రవీంద్రభారతిలో జరిగే కార్యక్రమానికి హాజరై, జయంతి వేడుకలు విజయవంతం చేయాలని వీరస్వామి గౌడ్ సూచించారు. ఈ కార్యక్రమంలో, సోదర గౌడ సంఘాల నాయకులతో పాటు, సర్వాయిపాపన్న మోకుదెబ్బ గౌడ సంఘము రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్సం సోమన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ఎవరూ ఆందోళన చెందవద్దు



**జమ్మికుంట, ఆగస్టు 17 (తెలంగాణ కిరణం విలేఖరి) :** జమ్మికుంట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ పొనగంటి సంపత్, రెండు లక్షల రుణమాఫీ పిఎసిఎస్ జమ్మికుంట లో 102 మందికి మాత్రమే రుణమాఫీ వచ్చిందని, ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ పొనగంటి సంపత్ అన్నారు. ఈ సందర్భంగా సంపత్ మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసిందని, అందులో కొంతమంది రైతులకు ఈనెల 30వ తారీకు వరకు మీలా రైతులకు రెండు లక్షల రుణమాఫీ అవుతుందని, రైతులు ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని అన్నారు. రెండు లక్షల రూపాయల పైబడిన రుణం తీసుకున్న రైతులు, రెండు లక్షల రూపాయల రుణమాఫీ కాగా, మిగిలిన డబ్బులను సొసైటీకి చెల్లించి సహకరించాలని అన్నారు. రేషన్ కార్డు లేని వారు ఆధార్ కార్డు ద్వారా రుణమాఫీ పొందవచ్చని మీ యొక్క ఖాతాలో గాని ఆధార్ కార్డులో గాని ఏమైనా చిన్న చిన్న పొరపాట్లు ఉంటే, వెంటనే స్థానిక ఆబాది జమ్మికుంట రైతు వేదికలో ఏఈఓ అందుబాటులో ఉంటారు. కావున రైతులు ఎవరైనా కానీ రైతుల వద్దకు వెళ్లి తమ యొక్క పొరపాట్లను సరి చేసుకోవాలని సంపత్ రైతులకు సూచన చేశారు.

# మృతుని కుటుంబానికి అండగా ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్



**జమ్మికుంట, ఆగస్టు17 (తెలంగాణ కిరణం విలేఖరి) :** జమ్మికుంట పట్టణంలోని, ఓ ప్రైవేట్ పాఠశాల లో పని చేస్తున్న ఉపాధ్యాయుడు బొద్దుల శ్రీనివాస్ ద్విచక్ర వాహనం పై వెళ్తుండగా, బస్సు ఢీకొని మృతి చెందగా వారి కుటుంబానికి జమ్మికుంట ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ అండగా నిలిచి, 47వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా జమ్మికుంట టి పి టి ఎల్ ఏ అధ్యక్షుడు పల్లె రాంరెడ్డి మాట్లాడుతూ, బొద్దుల శ్రీనివాస్ మృతి ప్రైవేట్ టీచర్స్ అందరికి దిగ్భ్రాంతి కలిగించిందని వారు లేని లోటు ఆ కుటుంబానికి తీర్చలేనిదని అన్నారు. వృత్తి రీత్యా బొద్దుల శ్రీనివాస్ వారి సతీమణి అనూష కూడా ప్రైవేటు టీచర్ గా పని చేస్తూ, కుటుంబాన్ని పోషిస్తుండగా ఇలాంటి సంఘటన జరగడం బాధాకరమని, వారికి ప్రైవేట్ టీచర్స్ అండగా ఉన్నామని తెలుపుటకు తమ వంతుగా 47వేల రూపాయలు పోస్ట్ ఆఫీసు లో వారి కూతురు పేరుమీద ఫిక్స్ చేశామని తెలిపారు. గతంలో కూడా ప్రైవేట్ టీచర్ మృతి చెందితే, జమ్మికుంట ప్రైవేటు టీచర్స్ అసోసియేషన్ నుండి కొంత ఆర్థిక సహాయం అందించామని, ఇలాంటి సంఘటనలు జరగడం నిజంగా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో, అధ్యక్షులు పల్లె రామిరెడ్డి, ఉపాధ్యక్షులు స్వర్ణలత, సభ్యులు అంజిబాబు, సదయ్య, రఘుపతి, జి రామ్ రెడ్డి సభ్యులు పాల్గొన్నారు.

# కారు నుండి భారీ పొగలు..

## - ఇంజన్ ఆయిల్ లీకేజీ అవ్వడంతో, చెలరేగిన పొగలు



**జమ్మికుంట, ఆగస్టు 17 (తెలంగాణ కిరణం విలేఖరి) :** జమ్మికుంట ఫ్లైఓవర్ బ్రిడ్జి పైన కార్ నుండి ఇంజన్ ఆయిల్ లీక్ అవ్వడంతో, ఇంజన్ వేడి ఉండడంతో, ఒక్కసారిగా కార్ నుండి భారీ పొగలు వచ్చాయి. ఒక్కసారిగా ప్రయాణికులు భయభ్రాంతులకు గురయ్యారు. కారు ఎక్కడ పేలిపోతుందని అందరు దూరం వెళ్లారు. కార్ నుండి విపరీతమైన పొగలు రావడంతో, కారు చుట్టూ ఏమి జరుగుతుందో తెలియని పరిస్థితి వుంది. కారులో ఉన్న ఆయిల్ అయిపోవడంతో పొగలు తగ్గుముఖపడ్డాయి. దీంతో ఫ్లైఓవర్ పై ప్రయాణిస్తున్న ప్రయాణికులు ఊపిరిపించుకున్నారు. కారు జమ్మికుంట నుండి హుజురాబాద్ వైపు వెళ్తున్నది.

# బెదిరిన హుజురాబాద్, కరీంనగర్ రాజకీయం

## - కదిలిన అధికార యంత్రాంగం - హుజూరాబాద్ లో కొత్త రకమైన రాజకీయాలకు నాంది పలికిన సబ్బని వెంకట్





**హుజురాబాద్, ఆగస్టు 17 (తెలంగాణ కిరణం విలేఖరి) :** వెంకట్ స్పందిస్తేనే జరుగుతున్న పనులు, ఆయన దారిలో నడవడానికి ప్రయత్నిస్తూ, ఉనికి కోసం తాపత్రయ పడుతున్న నాయకులు, కరీంనగర్ రాజకీయాల్లో ప్రజలలో వ్యక్తిగతంగా సబ్బని వెంకట్ ఇమేజ్ రోజు రోజుకి పెరుగుతూ పోతుంది, కారణం ఆయన ప్రజా సమస్యల మీద ముందు చూపులో స్పందించే తీరుతో పాటు, విభిన్నమైన నాయకత్వగ్ కరిగ వక్తి వెంకట్ స్థానిక సమస్యల పట్ల విరస్కరించే ఆలోచన వ్యక్తిత్వంతో పాటు, ఒక విజన వ్యక్తి ప్రజలకు మంచి జరిగి వ్యక్తిగత ప్రాథనం కోరుకుని నాయకులు వారి ఆరుదు. అందులో వెంకటే ప్రథముడు. హుజురాబాద్ లో ఎవరికి ఏ ఆపద అపద వచ్చిన అందరి కంటే ముందు స్పందిస్తున్నారు. ఆయన హుజురాబాద్ లో అడుగు పెట్టాడంటే మళ్ళీ ఏ రాజకీయ అలబడి దిగుతుందేమో అని నాయకులు అం ఒడింత ఆసక్తిగా ఎదురు రు చూస్తున్నారు. హుజారాబాద్ మార్కెట్ అగ్నిప్రమాద విషయంలో వెంకట్ స్పందించిన తీరు 5 నందినాదిన తీరు సాయం ప్రకటించడం, నేటి సమాజంలో సబ్బని మాత్రమే సాధ్యమైన ఆసాధారణమైన విషయం తరువాత హుజురాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా ఆయనకు చాల మంది నుంచి ప్రజలు తమ సమస్యలు చెప్పుకోవడానికి ఆయన ఇంటి దగ్గర జనజాతరలా వెళ్లడం, సమస్యలు ఓపికగా విని పరిష్కరించడం, మాట ఇవ్వడం జరిగింది. ఈ సంఘటనలతో నియోజకవర్గ ప్రజలలో రాష్ట్రవ్యాప్తంగా రాజకీయ పార్టీలలో, తీవ్ర చర్చనీయాంశంగా మారింది. వెంకట్ స్పందిస్తేనే, జరుగుతున్న పనులు, ఆయన దారిలో నడుస్తున్న, ఉనికి కోసం తాపత్రయ పడుతున్న నాయకులు. క్రితం హుజూరాబాద్, జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యుల కొరత, సదు తీవ్ర అంసత్వం పైన సబ్బని వెంకట్ స్పందించిన వెంటనే, అధికారులు నలుగురు వైద్యులను, కొన్ని బెడ్స్ ను కేటాయించడం జరిగింది. ఇదంతా వెంకట్ స్పందించడం వల్లే జరిగింది. కానీ ఈ పనిని రాజకీయ నాయకులు వారి ఖాతాలో చేసుకునే కుటిల రాజకీయం చేస్తున్నారు అని నియోజకవర్గ ప్రజలంతా చర్చింకుంటున్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడి, హుజురాబాద్ లో కాశిక్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచి నెలలు అయ్యింది. గత 9 నెలలుగా స్పందించని వారు, సబ్బని వెంకట్ సామజిక మాధ్యమాల ద్వారా సమస్తును వైరల్, కొరత సదుపాయాలు కల్పించకపోవడం అధికారులు వేయగానే పాత్రికేయలు కూడా వార్త ప్రచురించగానే వెంటనే, స్థానిక ఎమ్మెల్యే, అధికారపార్టీ ఇంచార్జ్ మేము చేసాము అంటే మేము చేసాం అని పత్రిక ప్రకటనలు ఇచ్చుకుంటున్నారు. ఎలక్షన్ సమయంలో చేయవల్సిన రాజకీయం ఇప్పుడు చేయకుండా, ప్రస్తుతం సబ్బని వెంకట్ కి ప్రజా సమస్యల పైన దృష్టి పెడితే బాగుంటుంది అని పలువురు ప్రజలు, సామజిక విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అధికారుల స్పందన హర్షణీయం, కానీ నలుగురు డాక్టర్ల నియామకం సంతోషమే కానీ వారిలో, గుండె వైద్యుల నిపుణులు ఉన్నారా? సబ్బని వెంకట్ నియోజకవర్గ సమస్యల పైన, జిల్లా కలెక్టర్, మెడికల్ ఆఫీసర్ స్పందన పట్ల, సబ్బని వెంకట్ హర్షం వ్యక్తం చేసారు. కానీ 100 పడకల ఆసుపత్రికి నలుగురు డాక్టర్లను కేటాయిస్తే ఎలా? వారితో పాటు ఒక గుండె వైద్యనిపుడిని కలిగుండె కనీసం జమ్మికుంట, హుజురాబాద్ ఎదో ఒక ఆసుపత్రులలో నీ కాయించాలని కలెక్టర్ ను కోరాడు.

ఇటీవల ప్రముఖ న్యాయవాది శ్యామ్ సుందర్ గుండెపోటుతో మృతిచెందడం తీవ్రంగా కలచివేసింది అని, అందుకే ఆయన వాయిస్ ఇవ్వాల్సిన అవసరం ఏర్పడింది అని తెలిపారు. సరైన సమయంలో హాస్పిటల్ వెళ్లినా, కార్డియాలిజిస్టు అందుబాటులో లేకపోవడం వల్లే శ్యామ్ మరణించారు. కావున ఇటువంటి సంఘటన వేరే వారికి పునభాపృతం కాకుండా అధికారు చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

# కోర్టు తీర్పు సింగరేణికి అనుకూలంగా రాలేదు

- క్వార్టర్ల పిటిషన్ పై సింగరేణి దుష్ప్రచారం తగదు - కార్మికులపై సింగరేణి వైఖరి అభ్యంతరకరం
- క్వార్టర్స్ పిటిషన్ పై హైకోర్టు సానుకూల స్పందన - నిష్పాక్షిక ప్రక్రియకై జూనియర్ సివిల్ జడ్జి నియామకం
- ఎమ్మార్వో రిపోర్టు రద్దు చేసిన హైకోర్టు - హర్షం వ్యక్తం చేసిన కార్మికులు
- రోడ్ల వెడల్పు పై సింగరేణి సాగదీత తగదు - ఇప్పటికే రోడ్డు సైడ్ క్వార్టర్లు కూల్చివేశారు
- క్వార్టర్లు కూల్చిన రోడ్డు వెడల్పు ఎందుకు చేయడం లేదు
- అనుమానాస్పదంగా సింగరేణి వైఖరి కబ్జాదారుల మేలుకోసమేనా?
- సింగరేణి షాపింగ్ కాంప్లెక్స్ పై స్పందన కరువు - ఈవోఐ పై ఒక్క ఏజెన్సీ ముందుకు రాని వైనం
- షాపింగ్ కాంప్లెక్స్ పై సింగరేణి తన నిర్ణయాన్ని మార్చుకోవాలి
- పట్టణీకరణ పై ఎమ్మెల్యేకు రాంగ్ ఫీడింగ్ చేస్తున్నారు. - షాపింగ్ కాంప్లెక్స్ లపై అనవసర తొందరపాటు
- డిమాండ్ లేకుండా కమాండ్ తగదు - క్వార్టర్స్ పై ఎమ్మెల్యేతో చర్చలు సాగిస్తాం
- నగరాభివృద్ధికి సహకరిస్తాం - సింగరేణి తుగ్లక్ చర్యలు మానుకోవాలి



**(గోదావరిఖని) ఆగస్టు 17 తెలంగాణ కిరణం విలేకరి:** సింగరేణి ఆర్జీవన్ ప్రాంతంలోని క్వార్టర్ల తొలగింపు అంశం రోజుకో మలుపు తిరుగుతున్నది క్వార్టర్ల తొలగింపును వ్యతిరేకిస్తూ బాధిత సింగరేణి కార్మికులు కొందరు హైకోర్టును ఆశ్రయించడంతో గత ఐదు నెలలుగా లక్ష్మీ నగర్ అభివృద్ధి ప్రణాళిక ప్రక్రియకు బ్రేక్ పడింది. గోదావరిఖని లక్ష్మీ నగర్ ప్రాంత అభివృద్ధి ప్రాణాలికలో భాగంగా తీసుకున్న సింగరేణి క్వార్టర్ల తొలగింపు ప్రక్రియపై సింగరేణి కార్మికులు హైకోర్టును ఆశ్రయించి గత ఐదు నెలలుగా న్యాయపోరాటం చేస్తున్న విషయం విధితమే. ఈ క్రమంలో హైకోర్టు ఎమ్మార్వో ను పర్యవేక్షకునిగా నియమించి సింగరేణి కార్మికులకు క్వార్టర్ల కేటాయింపు చేయాలని సూచించగా కార్మికులు క్వార్టర్లు నివాసయోగ్యంగా లేవని విముఖత చూపించడం, ఎమ్మార్వో సింగరేణికి అనుకూలంగా వ్యవహరిస్తున్నాడని హైకోర్టులో అడ్వకేట్ ద్వారా ఆరోపించారు. దీంతో హైకోర్టు గోదావరిఖని జూనియర్ సివిల్ జడ్జిని నియమించి క్వాటర్ల కేటాయింపు ప్రక్రియ పూర్తి చేయాలని డబ్ల్యూ పి 18696 ద్వారా తీర్పును వెలువరించింది.

కానీ సింగరేణి సంక్షేమ విభాగం మాత్రం కుట్రపూరితంగా ఇట్టి విషయాలన్నింటినీ కప్పిపుచ్చి ఏకపక్షంగా సింగరేణి పక్షాననే హైకోర్టు తీర్పు వచ్చిందని చేస్తున్న దుష్ప్రచారాన్ని ఖండిస్తున్నామని క్వార్టర్ల పోరాట పక్ష బాధ్యులు తోట వేణు తెలిపారు. నగరాభివృద్ధికి తాము వ్యతిరేకం కాదని రోడ్డు వెడల్పుకు కోసం రోడ్డు సైడ్ ఉన్న క్వార్టర్లు కూల్చివేయబడి అందుబాటులో ఉన్నాయని అయినను సింగరేణి మరియు మునిసిపల్ వారు రోడ్డు వెడల్పు పనులను ఎందుకు ప్రారంభించడం లేదని ఆరోపించారు.

సింగరేణి క్వార్టర్లు కూల్చిన స్థానంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ ప్రతిపాదనలకు ఎవరు ఆసక్తి కనపరచనందున ఇప్పటికైనా సింగరేణి తన ప్రతిపాదనను విరమించుకుని కార్మిక పక్షపాతిగా వ్యవహరించాలని హితవు చెప్పారు. రామగుండం ఎమ్మెల్యేను నగరాభివృద్ధిపై కొంతమంది తప్పుడు సూచనలు చేస్తూ తనకు ప్రజా వ్యతిరేకతను మూటగట్టే పన్నాగాలు చేస్తున్నారని ఈ విషయమై బాధిత పక్షంగా ఎమ్మెల్యే గారితో చర్చల ద్వారా సమస్యను పరిష్కరించే ప్రయత్నం చేస్తామని తోట వేణు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోచంపల్లి శ్రీను, జెర్సన్ రాజు వెంకటేష్, రవితేజ, సాగర్, పార్థసారథి శ్రీనివాస్, జావిద్, పోతరాజు, భాస్కర్ తదితరులు ఉన్నారు.

# ఆకుల వెంకన్న కు ఘన నివాళులు అర్పించిన అంబాల ప్రభాకర్ (ప్రభు)



**జమ్మికుంట, ఆగస్టు 17 (తెలంగాణ కిరణం విలేఖరి) :** మడిపెల్లి గ్రామానికి చెందిన ఆకుల వెంకన్న, గత కొన్ని రోజులుగా అనారోగ్య సమస్యతో బాధపడుతూ, హన్మకొండ లోని రోహిణి హాస్పిటల్ లో చికిత్స పొందుతూ, శుక్రవారం రోజున, అకాల మరణం చెందడంతో, విషయం తెలుసుకున్న సామాజిక కార్యకర్త అంబాల ప్రభాకర్ (ప్రభు), తన ప్రస్తుతం నివాసం ఉంటున్న జమ్మికుంటలోని దుర్గ కాలనీ వెళ్లి పార్దేవ దేహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపి వారికీ ధైర్యాన్ని నింపారు. అదేవిధంగా హుజురాబాద్ మండలం, ఎరుకల గూడెం గ్రామానికి చెందిన కాగిత లింగారెడ్డి తండ్రి మల్లారెడ్డి అకాల మరణం చెందడంతో, శనివారం రోజున వారి స్వగ్రామానికి వెళ్లి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో, సీనియర్ జర్నలిస్ట్ శ్రీనివాస్, జర్లలిస్ట్ శ్రీరామ్, ఒగ్గు కుమార స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# వర్షం వల్ల పాడైన రోడ్లకు మరమ్మతులు



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 17 (తెలంగాణ కిరణం ప్రతినిధి):** గాజులరామారం రోడ్డు రాంకీ దగ్గర ప్రతి చిన్న వర్షానికి నీరు ఆగుతున్న సందర్భంగా వాహనదారుల ఇబ్బంది దృష్టిలో పెట్టుకొని భవిష్యత్తులో ఇక్కడ నీరు ఆగకుండా బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి పక్క పనిని చేయిస్తున్నట్లు తెలిపారు.

# నాడు నేడు మిత్రులమే!! కష్టనష్టాలు పంచుకునే దోస్తులమే!!

- ఆపత్కాల వేళ బాల్యమిత్రుల బాధ్యత... సహాయం
- క్యాన్సర్ పేషెంట్ గుండు కనకయ్యకు ఆర్థిక సహాయం అందించిన దోస్తులు
- వైద్య సహాయానికి ఒక లక్ష మూడు వేల ఒక వంద రూపాయలు జమ చేసిన 86-87 జెడ్పి బ్యాచ్ మేట్స్ రామగుండం



**(గోదావరిఖని) ఆగస్టు 17 తెలంగాణ కిరణం విలేకరి:** అధైర్య పడవద్దు, తోడుగా నిలుస్తామంటున్న మిత్రులు. ఆపత్కాల వేళ బాల్యమిత్రుల బాధ్యత.. సహాయం చూసి మానవతా హృదయుల హృదయ స్పందనను కలిగించినది. క్యాన్సర్ పేషెంట్ గుండు కనకయ్యకు ఆర్థిక సహాయం అందించిన దోస్తులు. ఒక రూపాయి రెండు రూపాయలు కాదు ఏకంగా ఒక లక్ష మూడు వేల ఒక వంద రూపాయలు. 1986-87 విద్యా సంవత్సరంలో రామగుండం లోని జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి విద్యను అభ్యసించిన మిత్రులు నేటి ఆధునిక టెక్నాలజీని వినియోగించుకుంటూ వాట్సప్ వేదికగా బాల్యమిత్రులు అనే గ్రూప్ మెయింటైన్ చేస్తూ అనారోగ్య స్థితిలో ఉన్న తన మిత్రుడు గుండు కనకయ్య పరిస్థితిని చూసి చలించి అందరూ కలిసి లక్షకు పైగా రూపాయలను జమచేసి నేరుగా అతని గ్రామం లింగాపూర్ లో శనివారం కలిసి ధైర్యాన్ని అందించి, ఆ డబ్బులను అందజేశారు. మిత్రుడు కనకయ్య పరిస్థితిని చూసి మిత్రులందరు కూడా స్పందించి తగిన సహాయం చేసి చేదోడు వాదోడుగా నిలుస్తామని ధైర్యాన్ని ఇవ్వడం జరిగింది. అనారోగ్యంతో బాధపడుతున్న మిత్రుడు అధైర్య పడవద్దు అని, నాటి నేటి మిత్రులు అందరూ.. తోడుగా నిలుస్తామని భరోసా ఇవ్వడం బాల్యమిత్రుల బంధాన్ని మరింత దృఢపరుస్తున్నది. సమాజంలో బాధ్యతగా వ్యవహరిస్తూ మిత్రులను ఆపద వేళ ఆదుకునే మిత్రులు తోడు ఉండడం ఎంతో గొప్ప వరం. నాడు నేడు మిత్రులమే.. కష్టనష్టాలు పంచుకునే దోస్తులమే అని భుజం తట్టి చెప్పడం కళ్ళు చెమ్మగిల్లేలా చేశాయి... ఈ కార్యక్రమంలో భాగ్యనగరం రాజబాబు, కందుల పోచం, రమేష్, సలీం, ఎం శ్రీనివాస్, కే.సత్యనారా యణ, అబ్దుల్ తఖి, హఫీజ్, నరసింగరావు,జోసెఫ్, మల్లేష్, మోయినోద్దీన్, భూమేష్, రవీంద ర్, సత్యనారాయణ, గట్టయ్య, శ్రీనివాస్, సారయ్య, మొహమ్మద్, ఉప్పల్ రావ్ ,వెంకటేష్ ,శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు..

# సంస్కృతాంధ్ర కళాశాలకు. పునర్వైభవం తెస్తాం

## - కళాశాలలో మౌలిక వసతులు కల్పనకు పెద్దపీట - ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్





**ధర్మపురి,ఆగస్టు 17 (తెలంగాణ కిరణం విలేఖరి):** ధర్మపురి పట్టణానికి తలమానికమై ఎంతో ఘన చరిత్ర కలిగిన సంస్కృతాంధ్ర కళాశాల కు ఉన్నారు పునర్ వైభవం తెస్తానని, కళాశాలలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తామని ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు.. శనివారం ధర్మపురి పట్టణంలో సీఎం రేవంత్ రెడ్డి చొరవతో ఘన చరిత్ర కలిగిన సంస్కృతాంధ్ర కళాశాలను ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, దేవస్థానం ఈవో సంకటాల.శ్రీనివాస్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కళాశాల నుండి తరగతి గదులను, బాత్రూం లు, ఉపాధ్యాయుల గదలను కార్యాలయాలను పరిశీలించి మరమ్మతులకై పలు సూచనలు చేశారు. అనంతరం గోదావరి నది పరివాహ ప్రాంతాన్ని పరిశీలించిన అధికారులతో మాట్లాడి వివరాలకు తెలుసుకున్నారు. కళాశాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని మౌలిక వసతులకు పెద్దపీట వేస్తామని కళాశాల పునః ప్రారంభానికి సహకరించిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. విద్యార్థులు కళాశాలలో నిర్వహించే కోర్సులను ఉపయోగించు కొని ఉద్యోగ రంగంలో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సంగం బట్ల దినేష్, వేముల రాజేష్, చిలుముల లక్ష్మణ్, చీపిరి శెట్టి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్యురాలిపై దాడి "అమానుషం"

## - దోషులకు మరణశిక్ష విధించాలి - వైద్య సిబ్బందికి రక్షణ కల్పించాలి

**ధర్మపురి, ఆగస్టు17, (తెలంగాణ కిరణం విలేఖరి):** కోల్ కతాలో వైద్యురాలి పై జరిగిన దాడి అమానుషమని, తక్షణమే దోషులకు మరణశిక్ష విధించాలని ,వైద్య సిబ్బంది రక్షణకు ప్రత్యేక చట్టాలను రూపొందించాలని వైద్య సిబ్బంది ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కోల్ కతా ఘటవ పై శనివారం ధర్మపురిలోని వైద్యులు వైద్య సిబ్బంది ఐఎంఏ ఇచ్చిన ఆదేశాల మేరకు అత్యవసర మిగిలిన వైద్య సేవలను నిలిపివేసి అంబేద్కర్ చౌరస్తా నుండి స్థానిక నంది విగ్రహం వద్దకు వైద్య సిబ్బందికి రక్షణ కల్పించాలని కోరుతూ భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ నిరసనకు ధర్మపురి లయన్స్ క్లబ్, ఎల్ఐసి, గాయత్రి బ్యాంక్ సిబ్బంది, పుర ప్రముఖులు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోల్ కతా లో ట్రైనీ డాక్టర్ పై జరిగిన ఘటన పై యావత్ దేశం ఉలిక్కిపడిందని, బాధితురాలికి న్యాయం జరిగే వరకూ పోరాటం ఆపేది లేదని వైద్య నిపుణులకు వైద్య సిబ్బందికి ప్రత్యేక చట్టాలను రూపొందించి రక్షణ కల్పించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి వైద్యులు,వైద్య సిబ్బంది, పారామెడికల్ సిబ్బంది, ఆర్ఎంపి, పీఎంపి లు లయన్స్ క్లబ్, ఎల్ఐసి గాయత్రి బ్యాంక్ సిబ్బంది,పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.




# గోవులను కాపాడేందుకు చర్యలు తీసుకోవాలి

## - గోరక్షకులకు అండగా ఉండాలి - హిందూ మహా సభ జాతీయ ప్రధాన కార్యదర్శి యోగి అతిథి మహారాజ్




**కరీంనగర్, ఆగస్టు 17, (తెలంగాణ కిరణం విలేకరి):** గోవులను కాపాడేందుకు చర్యలు తీసుకుంటూ, గోరక్షకులకు అండగా ఉండాలని హిందూ మహా సభ జాతీయ ప్రధాన కార్యదర్శి యోగి అతిథి మహారాజ్ స్వామీజీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. శ్రావణమాసం సందర్భంగా గోవులకు పూజలు చేసే క్రమంలో కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రామక్రిష్ణకాలనీ లోని మిషన్ వందే గోమాతరం సంస్థ వ్యవస్థాపకులు సీపెల్లి వీర మద్విరాజ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గోశాలలో శనివారం పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా సుమారు 50 మంది శిష్య బృందం సమక్షంలో స్వామిజి ఆధ్వర్యంలో గోవులకు విశేష పూజలు నిర్వహించారు.గోవు పాలు తల్లి పాలతో సమానమని అందుకే గోవును గోమాత గా భావిస్తామని తెలిపారు. గోవులను రక్షించే ఉద్దేశ్యంతో పోరాడే వారిపై కేసులు పెట్టి వీధించే చర్యలు మానుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.బీజేపీ సీనియర్ నాయకులు పోల్సాని సుగుణాకర్ రావు మాట్లాడుతూ ప్రతీ రోజూ గోవులపై దారుణమైన ఆకృత్యాలు జరుగుతున్నా కూడా స్థానిక అధికార యంత్రాంగం పట్టించుకోవడం అన్నారు. కబేలాలకు తరలించే గోవులను రక్షించే విదంగా హిందూ సంస్థలు పనిచేయాలని సూచించారు. గోవులను రక్షించే కార్యకర్తలకు ప్రభుత్వం అండగా ఉండాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో మిషన్ వందే గోమాతరం సంస్థ సభ్యులు వేణు ,విహెచ్ పి జిల్లా నాయకులు ఉట్కూరి రాధాకృష్ణా రెడ్డి, న్యాయ వాది సుగుర్తి జగదీశ్వరాచారి, ఎడ్ల భూంరెడ్డి, మొలుగూరి కిషోర్, వేల్పుల ఒదయ్య, మార్క హరి క్రిష్ణ, దుర్గుంటి శేఖర్ రెడ్డి, సిద్ధ శ్రీనివాస్ తదితరులు పూజల్లో పాల్గొన్నారు. ఉత్తమ సేవలతోనే గుర్తింపు వస్తుంది. ఉత్తమ సేవలందించే వారికే ప్రజలనుండి, ప్రభుత్వాలనుండి గుర్తింపు లభిస్తుందని కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి పేర్కొన్నారు.రామక్రిష్ణకాలనీ గ్రామస్థాయిలో విధులు నిర్భహిస్తున్న అంగన్వాడి ఉద్యోగులు ఫరీదా, గంగు సునీత,చైల్డ్ హెల్ప్ లైన్ ప్రాజెక్ట్ (1098) జిల్లా కో-ఆర్డినేటర్ గా పనిచేస్తున్న ఆవుల సంపత్ లను స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తో పాటుగా యంత్రాంగం ప్రశంసాపత్రాలతో అభినందించారు. ఈ సందర్భంగా గ్రామ బీజేపీ శాఖ ఆధ్వర్యంలో వారికి శాలువాలతో సన్మానం చేసి, మిఠాయిలు తినిపించి అభినందించారు.

ప్రజలకు మరిన్ని సేవలంధించి రాష్ట్ర స్థాయిలో పేరొచ్చేలా కృషి చేయాలని ,గ్రామ స్థాయిలో అందుబాటులో ఉంటూ సహకరిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఎడ్ల భూంరెడ్డి, వేల్పుల ఓదయ్య, రావులకారి రాజు, కిన్నెర ముత్తిలింగం, దుర్గుంటి శేఖర్ రెడ్డి,శాబోలు గణేష్, సిద్ధ శ్రీనివాస్, పండుగ రాజయ్య,నిమ్మకాయల కుమార్, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# (స్త్రీ) జాతిని కాపాడండి.. భారతదేశ కాంతినీ పెంచండి





**కుత్బుల్లాపూర్, ఆగస్టు 17, (తెలంగాణ కిరణం ప్రతినిధి) :** చింతల్ ఆర్. ఎన్.సీ హాస్పిటల్ వారి అధ్వర్వంలో కలకత్తలో డారి. మేమితా దెభినాత్ పై జరిగినా హత్యచార్య ఘటన సంచలనం రేపింది, ఈ దారుణ ఘటనకు, నిరసనగా, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పిలుపు మేరకు,నిరసన వ్యక్తం చేశారు, దోషులను కఠినంగా ఉరితీయాలని వైద్య విద్యార్థులు డిమాండ్ చేశారు.అర్.ఎన్.సి హాస్పిటల్ 17/08/2024 తేదీలలో ఓ.పి సేవలను నిలిపివేసి ధర్న చెపట్టడం జరిగింది .ఈ ధర్నలో ఆ8. ఎని. సి హాస్పిటల్ చైర్మన్ డా. సి. రమేష్, డారి. సూధార, డా. సుస్రతీ డా. సవన్ డా. మ్మని ఛాంద్, డా. సబ్బారెడ్డి డా. తిరుపతీ. 7 సాచి. ఆర్ శ్రీనివాస్ నాస్పిటల్ సిబ్బందితో కలిసి ర్యాళి ని నిర్వంహించారు

# బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులకు నిరసనగా..
# రామగుండం కార్పొరేషన్ ప్రాంతంలో
# హిందు సంఘాల ఐక్య వేదిక బంద్




**(గోదావరిఖని) ఆగస్టు 17 తెలంగాణ కిరణం విలేకరి:** బంగ్లాదేశ్ దేశంలో మైనార్టీలుగా ఉన్న హిందువులపై దాడులను నిరసిస్తూ శనివారం రామగుండం కార్పొరేషన్ ప్రాంతంలో హిందు సంఘాల ఐక్య వేదిక బంద్ నిర్వహించింది. ఐక్య వేదిక నాయకులు, కార్యకర్తలు రామగుండం, ఎన్‌టీపీసీ, %యి%ట్నుటింక్లయిన్‌కాలనీ, గోదావరిఖనిలోని వ్యాపారకూడళ్లలో ర్యాలీ నిర్వహించారు. చాలా మంది వ్యాపారులు, కుల సంఘాల నాయకులు స్వచ్ఛందంగా బంద్‌లో, ర్యాలీలో పాల్గొన్నారు. గోదావరిఖని కళ్యాణ్ నగర్ రాజస్థాన్ భవన్ నుంచి లక్ష్మీ నగర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రధానచౌరస్తాలో నిర్వహించిన బహిరంగ సభలో పలువురు వక్తలుమాట్లాడుతూ బంగ్లాదేశ్‌లోని హిందువులపై దాడిని ముక్తకంఠంతో ఖండిరచారు. గతంలో బంగ్లాదేశ్‌లో బంగ్లా భాషను మార్చి ఉర్దు అధికార బాష చేయాలని చూస్తే, ఉర్దు భాషను వ్యతిరేకిస్తూ ఎంతో మంది తిరుగుబాటుదారులను సైన్యం అణిచివేస్తూ, చంపుతుంటే భారత ప్రభుత్వం ఆపరేషన్ ముస్కాన్ పేర ఆపరేషన్ నిర్వహించి బంగ్లాదేశ్‌కు స్వాతంత్ర్య దేశంగా మార్చేందుకు సహకరించిందన్నారు. తిరిగి మళ్లీ కొంత మంది కుట్ర దారులు ఉద్దేశ్యపూర్వకంగా మళ్లీ బంగ్లాదేశ్‌లో అల్లర్లు సృష్టించి మళ్లీ మత రాజ్యంగా మార్చాలని చూస్తున్నారని, అందుకే అక్కడి హిందువులను చంపుతున్నారన్నారు. వెంటనే భారత ప్రభుత్వం జోక్యం చేసుకుని అక్కడి హిందువులను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీహెచ్‌పీ, బజరంగ్‌దళ్, హిందువాహిణి, పలుకుల సంఘాలు, పార్టీల నాయకులు కోట రవీందర్, మహంకాళి స్వామి, సోమవారపు లావణ్య అరుణ్ కుమార్, కందుల సంధ్యారాణి, మేరుగు హన్మంతు, అయోధ్య రవీందర్, అడిగొప్పుల రాజు, తిరుపతి, సంపత్, రాజు, ఐలయ్య, బండారి రాయమల్లు, శ్రీధర్, కిశోర్, రాజేష్ శర్మ, ప్రశాంత్, మానస్, సునీల్, లాలా శర్మ, మేరుగు గట్టయ్య, కనకరాజు, టింకు, వీరేశం, గోకుల్ యూత్ అధ్యక్షులు గౌలికార్ రాము, లక్ష్మీయూత్ సభ్యులు పాల్గొన్నారు.

# దేశం కోసం ధర్మం కోసం
# జాతి ఐక్యత కోసం రక్షాబంధన్



**(గోదావరిఖని) ఆగస్టు 17, తెలంగాణ కిరణం విలేకరి:** రామగిరి మండలం బిజెపి విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ప్రతి ప్రవేట్ పాఠశాలలో ప్రగతి హై స్కూల్ కృష్ణవేణి టాలెంటెడ్ స్కూల్ వాణి సెకండరీ స్కూల్ కాకతీయ రెయిన్బో స్కూళ్లలో రక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది విద్యార్థి విద్యార్థులకు భారత దేశ ఐక్యత కోసం ప్రతి ఒక్కరూ నువ్వు నాకు రక్ష నేను నీకు రక్ష మనమందరం దేశానికి రక్ష అని ఒకరికి ఒకరు సోదర సోదరి భావంతో ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో రెండు వేల మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు స్కూల్ కరస్పాండెంట్ ఇన్చార్జులు ఉపాధ్యాయ ఉపాధ్యాయురాలు బిజెపి మండల అధ్యక్షులు మొలుమూరి శ్రీనివాస్ విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు కమలాకర్ తీగల శ్రీధర్ కందుల మహేష్ మైదా మహేష్ సందీప్ అబ్బ కేశవరెడ్డి రామ్ తిరుపతి రెడ్డి బాల శ్రీనివాస్ భూమ్ రెడ్డి బుద్ధుల తిరుపతి పాల్గొన్నారు.

# మంథని ప్రభుత్వ సివిల్ హాస్పిటల్ సూపర్డెంట్ పై
# చర్యలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ కు గొల్లపల్లి రాజమల్లు
## నాయి బ్రాహ్మణ రామగిరి మండల అధ్యక్షులు



**(గోదావరిఖని) ఆగస్టు 17 తెలంగాణ కిరణం విలేకరి:** మంథని ప్రభుత్వ సివిల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ రాజశేఖర్ పై చర్యలు తీసుకోవాలని గొల్లపల్లి రాజమల్లు నాయి రామగిరి మండల అధ్యక్షులు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంథని సివిల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ రాజశేఖర్ స్వాతంత్ర దినోత్సవం రోజున నాయిబ్రాహ్మణ సోదరి హాస్పిటల్లో పనిచేసే కాంట్రాక్టు కార్మికురాలు కీ.శే. విష్ణుభక్తుల శ్రీనివాస్ సెక్యూరిటీ గార్డ్ పనిచేస్తూ మరణించడం జరిగింది. అతని మరణాంతరం ఇద్దరు ఆడపిల్లలతో బ్రతుకు బండి నడపడానికి శ్రీమతి విష్ణుభక్తుల పూర్ణిమ పేషంట్ కేర్ బాధ్యతలు నిర్వహిస్తున్నది. గత వారంరోజుల క్రితం మంచిర్యాల నుండి హాస్పిటల్ సూపరింటెండెంట్గా బదిలీపై వచ్చిన డాక్టర్ రాజశేఖర్ స్వాతంత్ర దినోత్సవం రోజున విష్ణుభక్తుల పూర్ణిమచే కాళ్ళకు ఉన్న బూట్లను తుడమని, బూట్లలో ఉన్న ఇసుకను తీయమని స్టాఫ్ అందరి ముందు బ్రిటిష్ దొరల వలే హుకుం జారీ చేసి తుడిపించడం జరిగింది. కావున తమరు దయతో స్వాతంత్ర దినోత్సవం రోజునే ఒక మహిళ సోదరి పట్ల అందరి ముందు అవమానకరంగా వ్యవహరించిన సదరు డాక్టర్పై చర్యలు తీసుకోవాలని పెద్దపల్లి నాయిబ్రాహ్మణ సంఘం పక్షాన ప్రభుత్వాన్ని విన్నవించారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి రాజమల్లు నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సూత్రం పరమేష్ జిల్లా అధ్యక్షులు శ్రీమతి సంపత్ ముత్తారం మండల అధ్యక్షులు మంతిని సురేష్ జిల్లా కార్యదర్శి బొమ్మకంటి మల్లేష్ మంథని అధ్యక్షులు సమ్మెట మల్లేష్ రామగిరి మండల ప్రధాన కార్యదర్శి మంథని లక్ష్మణ్ మంథని హరీష్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# అత్యాచార నిందితులను కఠినంగా శిక్షించాలి

- దేశాన్ని పరిపాలించడంలో మోడీ విఫలం
- పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్
—బకాయిలను వెంటనే విడుదల చేయాలి
- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి

**(గోదావరిఖని) ఆగస్టు 17 తెలంగాణ కిరణం విలేకరి:** గోదావరిఖనిలోని స్థానిక భాస్కర్ రావు భవన్ లో అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించుకోవడం జరిగింది. ఈ యొక్క సమావేశానికి ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం అధ్యక్షత వహించగా రాష్ట్ర అధ్యక్షుడు మణికంఠ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి మాట్లాడుతూ దేశంలో మోడీ మూడవ సారి అధికారంలోకి వచ్చాక మోడీ పరిపాలన గాలికి వదిలేసాడని, నీట్ పేపర్ లీకుల వల్ల లక్షలాది మంది విద్యార్థుల జీవితాలు చెలగాటం, కలకత్తాలో డాక్టర్ పై హత్యాచారం, సిపిఎ అమలు లేకపోవడం, దేశంలో డ్రగ్స్ గంజాయి విచ్చలవిడిగా దొరకడం ,విద్యారంగానికి ప్రాధాన్యత ఇవ్వకపోవడం దేశాన్ని పరిపాలించడం లో మోడీ పూర్తిగా విఫలం అయ్యారని, తెలంగాణ రాష్ట్రం లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విద్యార్థుల హామీలను వెంటనే అమలు చేయాలని అన్ని హామీలను అమలు చేస్తున్నామన్న సీఎం రేవంత్ రెడ్డి గారు విద్యార్థులకు ఇచ్చిన హామీలను కూడా వెంటనే అమలు చేయాలని రాష్ట్రంలో విద్యా రంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి వీసీల నియామకల జాప్యం లేకుండా వెంటనే నియమించి, పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. దేశంలో నీట్ పేపర్ లీకేజ్ జరిగి లక్షల మంది విద్యార్థుల జీవితాలు రోడ్డున పడ్డ మోడీ స్పందించలేదని మోడీ 10 ఏళ్ల పాలనలో 70 పేపర్ లీకేజ్ లు జరిగాయని కలకత్తాలో డాక్టర్ పై అత్యాచారం చేసి హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని, దేశంలో డాక్టర్లకు రక్షణ కల్పించాలని, నిర్భయ చట్టాలను కఠినంగా అమలు చేయాలని, దేశంలో డాక్టర్లకు సెంట్రల్ ప్రొటెక్షన్ యాక్ట్ అమలు చేయాలని, దేశంలో మత రాజకీయాలు చేస్తూ మోడీ పబ్బం గడుపుతున్నారని, ఇదే కాషాయికరణకు,ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా ఉద్యమించాలని, రాష్ట్రంలో విద్యారంగం సమస్యలతో సతమతమవుతుందని, గురుకుల విద్యార్థుల మరణాలు బాధాకరమని ,గురుకులాల్లో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు వారికి ఉన్న సమస్యలు పరిష్కరించి కల్పించి విద్యార్థులకు ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉండాలని, గురుకులాల్లో జరిగిన మరణాలపై విచారణ జరిపించాలని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను అమలు చేస్తున్నామని చెపుతున్న సిఎం రేవంత్ రెడ్డి మీ వద్దే విద్యాశాఖ ఉంది కదా మరి ఎందుకు విద్యారంగానికి ఇచ్చిన హామీల అమలుకు కృషి చేయటం లేదని మణికంఠ రెడ్డి ప్రశ్నించారు. విద్యార్థులకు ల్యాప్ టాప్ లు, ఎలక్ట్రిక్ స్కూటీలు, అయిదు లక్షల విద్యార్థి భరోసా కార్డు లు మండలానికో ఇంటర్నేషనల్ పాఠశాల ఏర్పాటు హామీలను వెంటనే అమలు చేయాలని మే 21న యూనివర్సిటీల వీసీల పదవి కాలం ముగిసిందని 15 రోజుల్లో పూర్తి స్థాయి వీసీ లను నియమిస్తామని చెప్పిన సిఎం రేవంత్ రెడ్డి ఇప్పటికీ వీసీల నియామకం చేపట్టాక పోవడం సరికాదని ఇంచార్జ్ వీసీ ల వల్ల యూనివర్సిటీ లల్లో విద్య ప్రమాణాలు తగ్గుతున్నాయని వెంటనే సెర్చ్ కమిటీ సమావేశాలు నిర్వహించి యూనివర్సిటీలకు పూర్తి విసిలను నియమించాలని పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలు విడుదల చేయకుండా బిఆర్ఎస్ పూర్తి నిర్లక్ష్యం చేయడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడ్డారని కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఫీజు బకాయిలు మొత్తం విడుదల చేస్తామని చెప్పి ఇప్పుడు పాతవి ,కొత్తవి అనడం సరికాదని వెంటనే ఫీజు బకాయిలు మొత్తం విడుదల చేసి విద్యార్థులకు ఇబ్బంది లేకుండా చూడాలని రాష్ట్రంలోని సంక్షేమ హాస్టలల్లో మౌలిక వసతులు కల్పించి అద్దె భవనాల్లో కొనసాగుతున్న హాస్టళ్లకు కొత్త భవనాలు నిర్మించి పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకం అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వంను మణికంఠ రెడ్డి డిమాండ్ చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు మచ్చ రమేష్, సంగె రాహుల్, ఆవునూరి అరవింద్, గొడిసెల ప్రణీత్, ఎల్లుపల్లి వెంకటసాయి, గాజుల కృష్ణ, మంథని శ్రీకాంత్, నాని తదితరులు పాల్గొన్నారు.



## కొలకత్తా మెడికో విద్యార్థినిపై అత్యాచారారం చేసిన
# నిందితులను కఠినంగా శిక్షించాలి

- సామూహిక అత్యాచారం చేసిన నిందితుల అవయవాలు తొలగించే విధంగా చట్టాలలో మార్పులు తీసుకురావాలి
- మహిళ ముఖ్యమంత్రిగా ఉన్న పశ్చిమ బెంగాల్ లో మహిళలకు రక్షణ లేకుండా పోయింది.
- అతి క్రూరంగా అత్యాచారం, హత్య చేసిన నిందితుల పక్షాన వాకాలత్ చేయకుండా బార్ కౌన్సిల్ అఫ్ ఇండియా చర్యలు చేపట్టాలి
- ఐ.ఎం.ఏ చేపట్టిన ధర్నాకు సంఘీభావం తెల్పిన కరీంనగర్ బార్ అసోసియేషన్ కమిటీ సభ్యులు
- కరీంనగర్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బేతి మహేందర్ రెడ్డి వెల్లడి

**కరీంనగర్, ఆగస్టు 17, (తెలంగాణ కిరణం విలేకరి):** పశ్చిమ బెంగాల్ లో అర్.జి.కార్ ప్రభుత్వ దవాఖానలో పి.జీ చదువుతున్న ఒక విద్యార్థిని పై ఆగష్టు 9వ తేదీన ఉదయం మూడు గంటల నుండి ఐదు గంటల వరకు అదే ధవాఖానలో విధుల మాటున అతి క్రూరంగా జంతువుల వలే సామూహిక అత్యాచారం చేసి చంపేసిన మృగాల అవయవాలు అనగా అంగం, కాళ్ళు, చేతులు, నాలుక, కళ్లు తీసివేసే విధంగా చట్టాలలో మార్పులు తీసుకువస్తేనే ఇలాంటి అత్యాచారాలు భవిష్యత్ లో జరగకుండా ఉంటాయని కరీంనగర్ జిల్లా ఐ.ఎం.ఏ డాక్టర్స్ కలెక్టరేట్ ఎదుట చేపట్టిన ధర్నాలో కరీంనగర్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బేతి మహేందర్ రెడ్డి ఘాటుగా స్పందించారు. ఈ సందర్భంగా బేతి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్ లోని ఒక ప్రభుత్వ వైద్య కళాశాలలో 36 గంటల డ్యూటీ చేస్తున్న మెడికల్ పి.జీ విద్యార్థిని పై అతి క్రూరంగా సామూహిక అత్యాచారం, హత్య సంఘటన జరుగుతే ఆ వైద్య కళాశాల యాజమాన్యం ఆ విద్యార్థి తల్లిదండ్రుల పక్షాన నిలువకుండా పాశవికంగా సామూహిక అత్యాచారం చేసిన నిందితుల పక్షాన ఉండి ఆ సామూహిక అత్యాచారం, హత్య చేసిన నిందితుల పక్షాన నిలిచి ఆ సంఘటనను ఆత్మహత్యగా చిత్రీకరించే ప్రయత్నం చేయడం, సాక్ష్యాలుగా ఉన్న సి.సి కెమెరాలు ఉన్న రూమ్ లను ధ్వంసం చేసి కూలగొట్టడం, శాంతియుత నిరసన తెలుపుతున్న డాక్టర్స్ పై వందల మంది తృణమూల్ గుండాలు దాడి చేయడాన్ని చూస్తుంటే అక్కడి తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దల హస్తం ఈ హత్య వెనుక ఉందనే విషయం స్పష్టమవుతున్నదని బేతి మహేందర్ రెడ్డి ఘాటుగా విమర్శించారు. ఒక మహిళ ముఖ్యమంత్రిగా ఉన్న పశ్చిమ బెంగాల్ లో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, ఈ అత్యాచారం, హత్య సంఘటనలో తృణమూల్ కాంగ్రెస్ పార్టీకి చెందిన గుండాలు ఉన్నారనడానికి నిదర్శనం అక్కడి ప్రభుత్వం ఈ సంఘటనను సాధారణ సంఘటనగా చూడడమే కాకుండా వైద్య కళాశాల ప్రిన్సిపాల్ కు వేరే చోటకు మార్చి అక్కడ ఇంకో పెద్ద భాధ్యతలు కట్టబెట్టడమే ప్రధాన కారణమని బేతి మహేందర్ రెడ్డి ఆరోపించారు. ఇదంతా కళ్లకు కట్టినట్లు కనపడుతుంటే అక్కడి ప్రభుత్వం, పోలీసులు చూస్తూ మౌనంగా ఉండడాన్ని సవాల్ చేస్తూ సామూహిక అత్యాచారం, హత్యకు గురైన విద్యార్థిని తల్లిదండ్రులు కోల్కత్త హైకోర్టును ఆశ్రయించి హైకోర్టు ఉత్తర్వుల ద్వారా కేసును సి.బీ.ఐ కి అప్పాజెప్పడం అక్కడి మమతా బెనర్జీ సర్కార్ కు చెంప దెబ్బ లాంటిదని బేతి మహేందర్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. అదే విధంగా బార్ కౌన్సిల్ అఫ్ ఇండియా సభ్యులు ఈ



సామూహిక అత్యాచారం చేసిన నిందుతుల పక్షాన ఏ అడ్వకేట్లు కూడా వాకాలత్ చేయకుండా ఒక సర్కులర్ ను తీసుకువచ్చే విధంగా ఒక రేసల్యూషన్ పాస్ చేయాలని ఈ సందర్భంగా కరీంనగర్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బేతి మహేందర్ రెడ్డి బార్ కౌన్సిల్ అఫ్ ఇండియా ఛైర్మెన్ ను కోరారు. ఈ ధర్నాకు బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు టి. రఘువీర్, కార్యవర్గ సభ్యులు సుంకే దేవకిషన్, బెజ్జంకి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# నిందితులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలి

కలకత్తాలోని ఆర్.జి కర్ హాస్పిటల్ నందు జూనియర్ డాక్టర్ పై హత్యకు పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించి,బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని తుగ్గలి ప్రాథమిక వైద్యశాల నందు డాక్టర్ ప్రవీణ్ కుమార్ మరియు హాస్పిటల్ సిబ్బంది ఫ్లకార్డులతో శనివారం రోజున నిరసనను వ్యక్తం చేశారు.అదేవిధంగా పత్తికొండ నందు అంబేద్కర్ సర్కిల్ నుండి గుత్తి టర్నింగ్ వరకు ప్రధాన రహదారిపై ప్రభుత్వ మరియు ప్రైవేటు డాక్టర్లు జూనియర్ డాక్టర్ పై జరిగిన దాడిని తీవ్రంగా వ్యతిరేకిస్తూ బాధిత కుటుంబానికి న్యాయం జరగాలని సంఘీభావ ర్యాలీను నిర్వహించారు. అదేవిధంగా పత్తికొండ మెడికల్ స్టోర్స్ అసోసియేషన్ పిలుపుమేరకు మెడికల్ షాపు యజమానులు జూనియర్ డాక్టర్ దాడిని తీవ్రంగా ఖండిస్తూ అంబేద్కర్ సర్కిల్ నుండి గుత్తి సర్కిల్ వరకు సంఘీభావ ర్యాలీను నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ కలకత్తాలోని ఆర్.జి కర్ ఆసుపత్రిలో 31 ఏళ్ల జూనియర్ డాక్టర్ అత్యాచారం చేయడం చాలా ఘోరమని వారు తెలియజేశారు.ఈ హత్యకు మద్దత్తుగా దేశవ్యాప్తంగా శనివారం రోజున డాక్టర్లు,జూనియర్ డాక్టర్లు మరియు మెడికల్ అసోసియేషన్ వారు నిరసనలను చేపట్టినట్లు వారు తెలియజేశారు.జూనియర్ డాక్టర్ హత్యకేసులో నిందితులను శిక్షించి, బాధిత కుటుంబానికి న్యాయం జరగాలని డిమాండ్ చేస్తున్నట్లు వారు తెలియజేశారు

.ఇప్పటికే గత ఏడు రోజులుగా ఆరోగ్య సేవలు స్తంభించగా, తోటి విద్యార్థికి న్యాయం చేయాలంటూ జూనియర్ డాక్టర్లు ఆందోళనకొనసాగిస్తున్నారు.అదేవిధంగా పలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఔట్ పేషెంట్, అత్యవసర సేవలు నిలిచిపోవడంతో రోగులు అవస్థలు పడుతున్నారు. ఇందులో భాగంగా ట్రైనీ డాక్టర్ హత్యకు నిరసనగా శనివారం రోజున దేశవ్యాప్తంగా అన్ని ఆసుపత్రుల్లో వైద్య సేవలు నిలిపివేస్తున్నట్లు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రకటించిందని,శనివారం ఉదయం 6 గంటల నుంచి 18వ తేదీ ఆదివారం ఉదయం 6 గంటల వరకు 24 గంటల పాటు వైద్య సేవలు నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు.అయితే అత్యవసర వైద్య సేవలకు మినహాయింపు ఉంటుంది.ఈ మేరకు అర్ధరాత్రి ఓ ప్రకటన విడుదల చేశారు.ఈ ఘటనపై రాష్ట్రవ్యాప్తంగా పలు చోట్ల మహిళలు,విద్యార్థులు, పాఠశాలల యాజమాన్యాలు కూడా నిరసనలు తెలుపుతున్నారు.స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలవుతున్న దేశంలో మహిళలకు రక్షణ కరువైందని వారు తెలియజేస్తున్నారు.దేశంలో మరోసారి ఇలాంటి ఘటనలు కొనరాగం కాకుండా ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకొని, నిందితులను చట్టపరంగా కఠినంగా శిక్షించాలని వైద్యులు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలను కోరుచున్నారు.ఈ కార్యక్రమంలో వైద్యులు,విద్యార్థులు, మెడికల్ అసోసియేషన్ మెంబెర్స్, ఆసుపత్రుల యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.







# ఆర్చ్ ( కమాన్ ) శంకుస్థాపన

- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం.ప్రతాప్

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 17, (తెలంగాణ కిరణం ప్రతినిధి):** 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని వీరస్వామి నగర్ లో సంక్షేమ సంఘం వారు నిర్మించబోతున్న ఆర్చ్ (కమాన్) శంకుస్థాపన కార్యక్రమానికి సంక్షేమ సంఘం వారి యొక్క ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం.ప్రతాప్ విచ్చేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా చక్కటి ఇంజనీరింగ్ ప్లాన్ తో ఆర్చ్ ను (కమాన్ ) నిర్మింప చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో కూన రామ్ చందర్ గౌడ్, రాజ్ కుమార్ గౌడ్, వీరస్వామి నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి ఎల్.శ్రీనివాస్, ఉపాధ్యక్షులు అప్పలనాయుడు, సలహాదారులు ఏ.సత్యనారా యణ, కోశాధికారి జి.రామన్న, బస్తీ వాసులు పి.జయమ్మ రెడ్డి, మమ్మద్ ముస్తఫా, ఎస్ఎంటి. సింగ్ తదితరులు పాల్గొన్నారు.


## రైతులకు చేయూత కాదు ..
# కాంగ్రెస్ చేయిచ్చింది

- రుణమాఫీ విషయంలో కాంగ్రెస్ చేసిందంతా మోసమే
- బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు మురళీకృష్ణ కొట్టె



**కరీంనగర్, ఆగస్టు 17, (తెలంగాణ కిరణం విలేకరి):** రైతులకు చేయూత నిచ్చామని చెబుతున్న రేవంత్ ప్రభుత్వం, రుణమాఫీ విషయంలో చేయిచ్చిందని, అరకోర రుణమాఫీ చేసి రైతాంగాన్ని మోసం చేసిందని బిజెపి మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొట్టే మురళీకృష్ణ విమర్శించారు. రైతుల విషయాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందంతా మోసమేనన్నారు. వరి క్వింటాలుకు రూ. 500 బోనస్ ఇస్తామని చెప్పి, తర్వాత సన్నవడ్లకే అంటూ మాట మార్చారని మండిపడ్డారు.ప్రస్తుతం వానాకాలం మొదలై 3 నెలలు అవుతున్నా రైతులకు పంటల కోసం పెట్టుబడి సాయం మాత్రం ఊసేలేదన్నారు. రైతులకు ఉచిత పంటలబీమా చెల్లిస్తామని ప్రకటించి, నేడు ఆ మాటే మర్చిపోయారని,కాంగ్రెస్ పార్టీ రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ ఒకేసారి చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి, నేడు నామమాత్రంగా కొంతమందికే అమలు చేసి మాటతప్పిందన్నారు. కేవలం మూడు విడతల్లో సుమారు రూ. 17 వేల కోట్లతో రుణమాఫీ చేశామని చెప్పి సంబురాలు చేసుకోవడం, రుణమాఫీ చేసిన సందర్భంగా రాహుల్ గాంధీ కృతజ్ఞత సభ అంటూ ప్రకటనలు గుప్పిస్తున్నారని, అసలు కాంగ్రెస్ చేసింది రైతు ద్రోహమేనన్నారు. రాష్ట్రంలో 74 లక్షల మంది రైతులు భూమి కలిగిన వారున్నారు. 69 లక్షల మంది పంట రుణాలు తీసుకున్నారని,64 లక్షల మంది రైతులు అర్హులుంటే.. కేవలం 29 లక్షల మందికి మాత్రమే రుణమాఫీ చేయడం హేయనీయమన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు రైతులెవ్వరూ బ్యాంకులకు ఒక్క రూపాయి కట్టవద్దని, డిసెంబరు 9న కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తామని రేవంత్ రెడ్డి ప్రకటించి,. నేడు రైతాంగానికి ద్రోహం చేసిందన్నారు. అబద్ధాలతో రైతులను ద్రోహం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధిచెబుతారని, .రైతులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చే వరకు బిజెపి పోరాటం కొనసాగిస్తుందని, ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వాని కి చిత్తశుద్ధి ఉంటే అర్హులైన రైతులందరికీ రూ. 2 లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ ఆయన డిమాండ్ చేశారు. బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రైతు సహాయ కేంద్రానికి వినతులు, ఫిర్యాదులు అనేకం వస్తున్నాయని, రుణమాఫీ, రైతు భరోసా అందని రైతులు 8886100097 నంబర్ తో పాటు 9240015247 నంబర్ కు డయల్ చేసి మీ ఫిర్యాదులను తెలపగలరని రైతులకు ఆయన సూచించారు.

# 28 క్వింటాళ్ల రేషన్ పట్టివేత





**గద్వాల్, ఆగస్టు 17, (తెలంగాణ కిరణం):** కేటిదొడ్డి మండలం నందిన్నె చెక్ పోస్ట్ వద్ద బొలెరో వాహనం లో అక్రమంగా తరలిస్తున్న 28 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై శ్రీనివాస్ రావు తెలిపారు. కేటిదొడ్డి మండలానికి చెందిన డ్రైవర్ షరీఫ్, వీరేంద్ర, రవి లు కలిసి గద్వాల్ నుండి రాయచూరుకు 28 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న క్రమంలో నందిన్నె చెక్ పోస్టు వద్ద బొలేరో వాహనంలో ఉన్న పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసిన దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

## అన్నపూర్ణ స్వచ్ఛంధ సేవ సంస్థ ఆద్వర్యంలో
# 55వ రోజు అన్నదాన కార్యక్రమం



**వేములవాడ, ఆగస్టు 17, (తెలంగాణ కిరణం విలేకరి):** దక్షణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయ ఆవరణలో నిత్యం నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా ఈ రోజు 55వ రోజు మ్యాన వేధాశ్రీ గారి జన్మదినాన్ని పురస్కరించుకుని వారి కుటుంబ సభ్యులు మరియు నాలపట్ల శాలిని వెంకటేష్ గౌడ్ గార్ల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని వారి మిత్రులు అందించిన సహకారంతో మరియు సంవత్సర దాతలు తోట లక్ష్మి, పబ్బ విశాల పూర్ణిమ, కూరగాయల శన్రాయ్ మౌర్య, గార్ల, మరియు శాశ్వత దాతలు నగుబోతు రవీందర్ జ్యోతి (భాను ఏజెన్సీస్)వారి సహాయంతో ఈ రోజు వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ పార్కింగ్ స్థలంలో 80మంది అన్నర్థులకు పేదలకు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ట్రస్ట్ సభ్యులు తోట లహరి అన్నారు, అనంతరం వారు మాట్లాడుతూ నిత్యం నిర్వహించే అన్నదాన కార్యక్రమాన్ని ఇంకా అభివృద్ధి చేయుటకు గాను ఇతర సేవ కార్యక్రమాలకు గాను మీ వంతు సహాయ సహకారాలు అందించాలనుకునేవారు ట్రస్టు నెంబర్ 8919376459,ను సంప్రదించాల్సి%శీ%దిగా కోరారు, ఇట్టి సేవ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు తోట లహరి, మ్యాన శ్రీనివాస్, మ్యాన సంతోష్, తోట రాము, తోట రాజేష్, తోట శ్రీకాంత్, బాల్గురి అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభాస్‌తో హను రాఘవపూడి మూవీ

## పూజాకార్యక్రమాలతో ప్రారంభం



వరుస విజయాలతో జోష్ మీదున్న ప్రభాస్ తర్వాత సినిమాను ప్రారంభించారు. హను రాఘవపూడి దర్శకత్వంలో ఆయన హీరోగా రానున్న సినిమా మొదలైంది. నేడు పూజా కార్యక్రమాలతో దీన్ని ప్రారంభించారు. ఈ విషయాన్ని తెలుపుతూ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీస్ ఓ పోస్ట్ పెట్టింది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోలను అభిమానులు షేర్ చేస్తున్నారు. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన మరిన్ని వివరాలను ప్రకటించనున్నారు. పూర్తిస్థాయి పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా ఇది రానుంది. ఇప్పటికే విశాల్ చంద్రశేఖర్ ఈ చిత్రం కోసం మూడు పాటలు కూడా కంపోజ్ చేసినట్లు హను రాఘవపూడి ఓ సందర్భంలో తెలిపారు. పాన్ ఇండియా స్థాయిలో ఇది తెరకెక్కనుంది. తాజాగా దీనికి సంబంధించిన టైటిల్ కూడా సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ చిత్రానికి 'ఫౌజీ' అనే పేరును పరిశీలిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇక ఈ చిత్రంలో హీరోయిన్‌గా మృణాల్‌ను తీసుకుంటున్నట్లు వచ్చిన రూమర్స్‌ను ఆమె ఇటీవలే ఖండించారు. 'మీ ఊహాగానాలకు ఫుల్‌స్టాప్ పెడుతున్నందుకు క్షమించండి. నేను ఈ ప్రాజెక్ట్‌లో లేను' అని పేర్కొన్నారు. దీంతో రూమర్‌కు చెక్ పడింది. మరి ఇందులో ప్రభాస్ సరసన ఎవరు కనిపిస్తారో అని ఆయన అభిమానులు ఆశగా ఎదురుచూస్తున్నారు.

# మెల్‌బోర్న్ ఫిలిం ఫెస్టివల్‌కు రామ్‌చరణ్

## 14 ఏళ్ల తరవాత రావడం ఆనందంగా ఉందని వ్యాఖ్య



ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్ వేదికగా జరుగుతోన్న 'ది ఇండియన్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ మెల్‌బోర్న్'కు గౌరవ అతిథిగా రామ్‌చరణ్ హాజరయ్యారు. భారతీయ చలనచిత్ర పరిశ్రమకు చేసిన సేవలకుగాను 'ఆర్ట్ అండ్ కల్చర్ బ్రాండ్ అంబాసిడర్'గా అంతర్జాతీయ వేదికపై అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 'ఆరెంజ్' రోజులను గుర్తుచేసుకున్నారు. 14 ఏళ్ల క్రితం 'ఆరెంజ్' సినిమా కోసం ఆస్ట్రేలియాలోని ఈ ప్రదేశానికి వచ్చాను. అది నా మూడో చిత్రం. 30 రోజులు చిత్రీకరణ ఇక్కడే జరిగింది. షూటింగ్ పూర్తయి భారత్‌కు వెళ్లే సమయంలో భావోద్వేగానికి గురయ్యాను. ఇక్కడి ప్రజల ప్రేమను, ఆ రోజులను ఎప్పటికీ మర్చిపోలేను. అప్పటి కంటే ఇప్పుడు ఎక్కువ మంది ఇండియన్స్ ఇక్కడ కనిపిస్తున్నారు. నా హోం టౌన్‌కు వచ్చినట్లు అనిపిస్తోంది. మీ అందరినీ చూస్తుంటే ఆనందంగా ఉంది. భారతీయ చిత్రపరిశ్రమ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకోవడం సంతోషంగా ఉంది.

మీ అందరి వల్లే ఇది సాధ్యమైంది. ఈ ఈవెంట్ ఎప్పటికీ ప్రత్యేకమే' అని చెప్పారు. ఆస్ట్రేలియాలో మన జాతీయ జెండాను ఎగురవేసిన రామ్ చరణ్.. అక్కడ అభిమానులతో కలిసి ఫొటోలు దిగారు. వాళ్లతో కలిసి సరదాగా సమయాన్ని గడిపారు. ప్రస్తుతం ఈ హీరో 'గేమ్ ఛేంజర్' తో బిజీగా ఉన్నారు. శంకర్ దర్శకత్వంలో ఇది రానుంది. పొలిటికల్, యాక్షన్ నేపథ్యంలో సాగే పవర్‌ఫుల్ కథాంశంతో సిద్ధమవుతోంది. ఇందులో రామ్ చరణ్ ద్విపాత్రాభినయంలో కనిపించనున్నట్లు సమాచారం. డిసెంబర్‌లో ఇది ప్రేక్షకుల ముందుకు రానుంది.

# 22 నుంచి ఓటిటిలోకి కల్కి

ప్రభాస్ కథానాయకుడిగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'కల్కి 2898 ఏడీ' బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలిచిన ఈ చిత్రం ఓటీటీలోకి ఎప్పుడు వస్తుందా అని ప్రభాస్ అభిమానులతో పాటు సినీ ప్రియులంతా ఎదురుచూస్తున్నారు. తాజాగా దీనికి సంబంధించి అధికారికంగా ఓ ప్రకటన వెలువడింది. ఆగస్టు 22 నుంచి దీని హిందీ వెర్షన్ నెట్‌ఫ్లిక్స్ వేదికగా ప్రసారం కానుంది. ఇక ఇదే తేదీ నుంచి తెలుగు, తమిళంతో సహా మిగతా భాషల్లోనూ అమెజాన్ ప్రైమ్ వేదికగా అందుబాటులోకి రానుంది. కథేంటంటే: కురుక్షేత్రం తర్వాత ఆరు వేల ఏళ్లకు మొదలయ్యే కథ ఇది. భూమిపై తొలి నగరంగా పురాణాలు చెబుతున్న కాశీ, అప్పటికి చివరి నగరంగా మిగిలి ఉంటుంది. భూమిపై ఉన్న అన్ని వనరులను పీల్చేసి స్వర్గంలాంటి కాంప్లెక్స్‌ని నిర్మించి పాలిస్తుంటాడు సుప్రీం యాస్కిన్ (కమల్‌హాసన్). కాశీలో బౌంటీ ఫైటర్ అయిన భైరవ (ప్రభాస్) యూనిట్స్‌ని సంపాదించి కాంప్లెక్స్‌కి వెళ్లి అక్కడ స్థిరపడిపోవాలనే ప్రయత్నాల్లో ఉంటాడు. సుప్రీం యాస్కిన్ తలపెట్టిన ప్రాజెక్ట్ కె కోసం, కాంప్లెక్స్ సైన్యం కాశీకి వచ్చి గర్భం దాల్చే అవకాశాలున్న అమ్మాయిల్ని కొనుగోలు చేసుకుని వెళుతూ ఉంటుంది. అలా ఎంతోమంది అమ్మాయిల్ని ప్రాజెక్ట్-కె కోసం గర్భవతుల్ని చేసి, వారి నుంచి సీరమ్ సేకరిస్తూ ప్రయోగాలు చేపడుతుంటారు. అలా సుమతి (దీపికా పదుకొణె) కాంప్లెక్స్‌లో చిక్కుకుపోయి గర్భం దాలుస్తుంది. మరోవైపు రేపటి కోసం అంటూ శంబల ప్రజలు ఎన్నో త్యాగాలు చేస్తూ ఓ తల్లి కోసం ఎదురు చూస్తుంటారు. ఆ తల్లి సుమతి అని నమ్ముతారు. మరి ఆమెని కాంప్లెక్స్ ప్రయోగాల నుంచి ఎవరు కాపాడారు? చిరంజీవి అయిన అశ్వత్థామకీ, భైరవకీ సంబంధం ఏమిటి?సుప్రీం యాస్కిన్ ప్రాజెక్ట్ - కె లక్ష్యమేమిటి?అన్నది తెలియాలంటే సినిమా చూడాల్సిందే!



# థియేటర్లకు రాకుండా చేస్తున్నాం

## దిల్‌రాజు ఆసక్తికర వ్యాఖ్యలు



ప్రేక్షకులు థియేటర్స్‌కు రాకుండా మేమే చెడగొట్టామని ప్రముఖ నిర్మాత దిల్‌రాజు అన్నారు. నాలుగు వారాలకే సినిమాను ఓటీటీలోకి తీసుకురావడం వల్ల ఈ పరిస్థితి తలెత్తిందని వ్యాఖ్యానించారు. ఎప్పటి కప్పుడు పరిశ్రమలోని పరిస్థితులను అంచనా వేస్తూ, అందుకు తగినట్లు సినిమాలు నిర్మించే వారిలో దిల్‌రాజు ఒకరు. తాజాగా ఓటీటీలపై ఆయన చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం ఇండస్ట్రీలో హాట్‌టాపిక్ అయ్యాయి. 'రేవు' ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో పాల్గొన్న ఆయన మాట్లాడారు. కొత్తవాళ్లతో సినిమాలు తీసే పక్రియ ఇండస్ట్రీలో ఎప్పుడూ జరుగుతూనే ఉంటుంది. కానీ, 99శాతం ఫెయిల్ అవుతాయి. ఒకశాతం మాత్రమే సక్సెస్ రేట్. కెరీర్ తొలినాళ్లలో నేను సినిమాలు తీసేటప్పుడు నా సినిమాకు ఆడియన్స్ ఎలా వస్తారు? ఇంకా ఏమేం యాడ్ చేయాలి? అనుకుంటూ తీసేవాడిని. సినిమా తీయడం ఈ రోజుల్లో గొప్ప కాదు. ప్రేక్షకుడు థియేటర్‌కు వచ్చి ఆ మూవీని చూడటమే బిగ్ ఛాలెంజ్. మేము తీసిన 'బలగం', 'కమిటీ కుర్రోళ్ళు' నెమ్మదిగా మౌత్ టాక్ ద్వారా ప్రేక్షకులకు చేరాయి. అదే సమయంలో సినిమా బాగుందని రివ్యూలు ఇవ్వడం కూడా ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచాయి. అసలు ప్రేక్షకులను చెడగొట్టింది మేమేలెండీ.. 'మీరు ఇంట్లో కూర్చోండి. నాలుగు వారాల్లో ఓటీటీకి తెస్తాం' అని థియేటర్‌కు రాకుండా చేసుకున్నాం. ఈ సినిమా (రేవు) చూసి నేను కూడా రివ్యూ ఇస్తా (నవ్వులు). మంచి సినిమా.. అదీ చిన్న మూవీ అయితే, ఇండస్ట్రీలోని ప్రతి ఒక్కరూ సహకారం అందించాలి' అని దిల్‌రాజు అన్నారు. ప్రస్తుతం దిల్‌రాజు వ్యాఖ్యలపై అటు ఇండస్ట్రీతో పాటు, ఇటు సామాజిక మాధ్యమాల వేదికగానూ చర్చ జరుగుతోంది. కరోనా తర్వాత వందల చిత్రాలు బాక్సాఫీస్ వద్ద సందడి చేశాయి. థియేట్రికల్ రన్ బాగున్న సినిమాలు కూడా ముందుగానే స్ట్రీమింగ్‌కు వచ్చేశాయి. సినిమా విడుదలకు ముందే ఓటీటీ సంస్థలతో చిత్ర బృందాలు చేసుకున్న ఒప్పందాల కారణంగా రాక తప్పని పరిస్థితి. 'సలార్', 'టిల్లు స్క్వేర్', 'ది ఫ్యామిలీ స్టార్' వంటి చిత్రాలన్నీ జయాపజయాలతో సంబంధం లేకుండా త్వరగా ఓటీటీ బాటపట్టాయి. ఈ ఏడాది 'హనుమాన్', 'కల్కి 2898 ఏడీ'లు మాత్రం ఓటీటీలోకి వచ్చేందుకు కనీసం 50 రోజులు ఆగాయి. మరోవైపు ప్రేక్షకుడు థియేటర్‌కు వచ్చి సినిమా చూసే పరిస్థితులు నానాటికీ తగ్గిపోతున్నాయి. ఇందుకు చాలా కారణాలు ఉన్నాయి. టికెట్ ధరలు, పార్కింగ్ వసూళ్లు, తినుబండారాల ధరలు వెరసి నలుగురున్న కుటుంబ సినిమా చూడాలంటే తక్కువలో తక్కువ రూ.2వేలు ఖర్చు చేయాల్సిందే. వీటిని నియంత్రిస్తే, ప్రేక్షకుడు కచ్చితంగా థియేటర్‌కు వస్తాడన్నది సామాన్యుడి మాట. కనీసం 50రోజులు పూర్తయిన తర్వాతే ఓటీటీలో వచ్చేలా ఒప్పందం చేసకుంటున్నాయి. తాజాగా తమిళ చిత్ర నిర్మాతల మండలి కూడా కీలక నిర్ణయం తీసుకుంది. అగ్ర కథానాయకులకు సంబంధించిన ఏ సినిమా అయినా విడుదలైన తేదీ నుంచి 8 వారాల తర్వాతే ఓటీటీలో విడుదల చేయాలని నిర్ణయించింది. మలయాళంలోనూ ఇలాంటి చర్యలకు శ్రీకారం చుట్టారు.

# చలనచిత్ర అవార్డులు


## - విజేతలకు సినీ ప్రముఖుల అభినందనలు




70వ జాతీయ చలన చిత్ర పురస్కారాలను శుక్రవారం కేంద్రం ప్రకటించిన విషయం తెలిసిందే. ఉత్తమ చిత్రం అవార్డు మలయాళ సినిమా 'ఆట్టమ్'ను వరించగా.. ఉత్తమ నటుడి పురస్కారం 'కాంతార' సినిమాకుగాను రిషబ్ శెట్టికి దక్కింది. ఉత్తమ నటి పురస్కారానికి నిత్యమీనన్ (ఔతిబిఠాజీ ఓ॥నినీని) (తిరుచిట్రంబళం), మానసి పరేఖ్ (కచ్ ఎక్స్‌ప్రెస్)ను జ్యూరీ సంయుక్తంగా ఎంపిక చేసింది. 2022 డిసెంబర్ 31 నాటికి సెన్సార్ అయిన చిత్రాలకుగానూ ఈ అవార్డుల జాబితాను ప్రకటించారు. ఇక అవార్డులు వచ్చిన వారికి స్టార్స్ ఎక్స్ వేదికగా శుభాకాంక్షలు తెలియజేశారు. మెగాస్టార్ చిరంజీవి, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, యంగ్ టైగర్ ఎన్టీఆర్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, నిర్మాత సూర్యదేవర నాగవంశీ వంటి వారంతా విజేతలకు అభినందనలు తెలిపారు. జాతీయ చలన చిత్ర పురస్కారాల్లో ఉత్తమ ప్రాంతీయ చిత్రాల విభాగంలో తెలుగు నుంచి కార్తికేయ - 2 అవార్డు పొందటం సంతోషకరం. ఉత్తమ నటి నిత్యమీనన్, ఉత్తమ నటుడు రిషబ్ శెట్టి, ఉత్తమ నృత్య దర్శకుడిగా ఎంపికైన జానీ మాస్టర్‌కు హృదయపూర్వక అభినందనలు అని పవన్ కల్యాణ్ అన్నారు. జాతీయ చలనచిత్ర పురస్కార విజేతలకు అభినందనలు. ఉత్తమ నటుడు రిషబ్‌శెట్టి, ఉత్తమ నటి నిత్యామేనన్.. ఉత్తమ చిత్రం 'ఆట్టమ్', 'కార్తికేయ 2' మేకర్స్‌కు అలాగే ఇతర పురస్కార గ్రహీతలందరికీ అభినందనలు అంటూ చిరంజీవి తెలిపారు. రిషబ్‌శెట్టికి అభినందనలు. 'కాంతార' చిత్రానికి ఉత్తమ నటుడి పురస్కారం అందుకోవడం సంతోషంగా ఉంది. అందుకు అవసరమైన అన్ని అర్హతలు ఉన్నవ్యక్తివి. 'కాంతార' చిత్రంలో నీ అభినయం గుర్తుకు వస్తే ఇప్పటికీ నాకు గూస్‌బంప్స్ వస్తున్నాయని ఎన్టీఆర్ అన్నారు. నేషనల్ అవార్డ్ విజేతలందరికీ నా హృదయ పూర్వక అభినందనలు. రిషబ్ శెట్టి ఉత్తమ నటుడు అవార్డుకు అర్హుడు. అలాగే నా చిరకాల స్నేహితురాలు నిత్యమీనన్ ఉత్తమ నటిగా అవార్డును సొంతం చేసుకోవడం ఆనందంగా ఉంది. జాతీయ అవార్డులు గెలుపొందిన అందరికీ నా శుభాకాంక్షలు. నిఖిల్, చందు మొండేటిలకు ప్రత్యేక అభినందనలు అని అల్లు అర్జున్ అన్నారు. ఇంకా పలువురు ప్రముఖులు విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు.

# మాస్ హీరోగా కనిపించడమే ఇష్టం అంటున్న నాని

పక్కింటి కుర్రాడిలా కనిపించే నాని అష్టా చమ్మా చిత్రంతో హీరోగా పరిచయమయ్యాడు. ఆ తరువాత, ఈగ చిత్రంతో ఏకంగా దర్శకధీరుడు రాజమౌళి చిత్రంలో నటించే ఛాన్స్‌ను కొట్టేశాడు. ఆ తరువాత నానికి వెనుతిరిగి చూసుకోవాల్సిన అవసరం లేదు. ఎవడే సుబ్రమణ్యం, భీమిలి కబడ్డి జట్టు, అలా మొదలైంది, పిల్లా జమిందార్, భలే భలే మగాడివోయ్,జెర్సీ, నేనులోకల్, ఎమ్‌సీఏ, నిన్నుకోరి, శ్యామ్ సింగరాయ్, దసరా వంటి విజయాలను తన ఖాతాలో వేసుకున్నాడు.ఆయన ప్రస్తుతం వివేక్ ఆత్రేయ దర్శకత్వంలో సరిపోదా శనివారం చిత్రంలో నటిస్తున్నాడు.. ఈ నెలలోనే ఆ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే నేచురల్‌స్టార్‌గా పక్కింటి కుర్రాడిగా కనిపించే నానికి లవ్‌స్టోరీస్, ఫ్యామిలీఎంటర్‌టైనర్ చిత్రాలే ఇప్పటి వరకు హిట్స్‌ను తీసుకొచ్చాయి. అయితే నానికి మాత్రం తను మాస్ హీరోగా మాస్ ఎంటర్‌టైనర్ సినిమాలు చేయాలని కోరిక. అందుకే ఆ తరహా సినిమాలు వీ, దసరా, శ్యామ్ సింగరాయ్ చిత్రాలను చేసి తన కోరిక తీర్చుకున్నాడు. అయితే ఆ చిత్రాలు నానికి అంతగా సంతృప్తి నివ్వలేదు. అందుకే సరిపోదా శనివారం తరువాత వరుసగా మూడు మాస్ సినిమాల్లో నాని కనిపించబోతున్నాడు. ప్రస్తుతం హిట్ 2 చిత్రంలో అర్జున్ సర్కార్‌గా కనిపిస్తున్న నాని త్వరలో మరో రెండు చిత్రాల్లో మాస్ అవతార్‌లో కనిపించబోతున్నాడు. దసరా దర్శకుడు శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో ఓ మాస్ కమర్షియల్ ఎంటర్‌టైనర్‌లో నటిస్తున్న నాని ఆ తరువాత సుజిత్ దర్శకత్వంలో ఓ సినిమా చేయడానికి అంగీకరించాడు. ప్రస్తుతం సుజిత్ పవన్‌కళ్యాన్‌తో ఓజీ అనే చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాడు. ఈ సినిమా తరువాత నానితో చేయబోయే సినిమా వుంటుంది. అయితే ఈ చిత్రంలో నాని ఫెరోషియాస్, యాంగ్రిమెన్‌గా ఫుల్ మాస్ హీరోగా కనిపించబోతున్నాడట. ఈ విషయాన్ని నానినే ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తెలియజేశాడు. అంతేకాదు తనను ఇలా ఓ మాస్ హీరోగా చూడాలన్న తన అభిమానుల కోరిక కూడా ఈ సినిమాతో తీరబోతుందని అంటున్నాడు నాని.




PRINTED, PUBLISHED AND OWNED BY NALAM SHASHIDHAR, PRINTING AT SHARADHA PRINTERS #3-6-194, SHASTRI ROAD, KARIMNAGAR-505001.
PUBLISHED FROM #9-9-95/1, RAMNAGAR, KARIMNAGAR DISRICT, TELANGANA STATE, PIN-505001, Email id: tgktelugudaily@gmail.com, Editor : NALAM SHASHIDHAR, RNI NO: TELTEL/2014/54796, CELL: 91-9951242422.